ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
నవంబర్ 11, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-



## యూజీసీ నిబంధనలు పాటించాల్సిందే

వర్సిటీ నియామకాల్లో పారదర్శకత ఉండాలి..

వీలైనంత త్వరగా ఖాళీలను భర్తీ చేయాలి

విశ్వవిద్యాలయాల బాగు కోసమే నా తపన..

విద్యాశాఖ మంత్రి సబితతో గవర్నర్ తమిళిసై

తమ ఉద్దేశం కూడా అదేనని వివరించిన

మంత్రి.. 45 నిమిషాల పాటు జరిగిన భేటీ

హైదరాబాద్: విశ్వవిద్యాలయాల్లోని ఖాళీల భర్తీలో యూజీసీ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ స్పష్టం చేశారు. ఖాళీలను వీలైనంత త్వరగా.. పూర్తి పారదర్శకతతో, నిష్పాక్షికంగా భర్తీ చేయాలని, అర్హతల ఆధారంగా నియామకాలు చేపట్టాలని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి సూచించారు. యూనివర్సిటీల నియామక బోర్డు బిల్లుపై గవర్నర్ వ్యక్తం చేసిన సందేహాలను

2లో




## సెమీస్‌లో భారత్ ఓటమి

టీ20 ప్రపంచకప్.. 10 వికెట్లతో ఇంగ్లండ్ విక్టరీ

ఫైనల్లో పాకిస్థాన్‌తో తలపడనున్న బట్లర్ సేన




## హవ్వ...టీఆర్ఎస్ గ్రామ శాఖకు ఇద్దరు అధ్యక్షులా?

### ఇదెక్కడి విడ్డూరం..అయినా ఉప పోరు లో మెజారిటీ నిల్

### వీరిలో ఒరిజినల్ ఎవరు? డూప్లికేట్ ఎవరు??

(వార్త మిర్రర్ ప్రతినిధి ) : టిఆర్ఎస్ పార్టీలో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా సంస్థాన్ నారాయణపురం గ్రామ శాఖ అధ్యక్షులుగా ఇద్దరు కొనసాగుతున్నారు. సంస్థాన్ నారాయణపురం గ్రామానికి ఇద్దరు అధ్యక్షులు ఉన్నప్పటికీ, ఉప ఎన్నికలో మాత్రం ప్రత్యర్థి బిజెపి పార్టీకి ఆధిక్యత లభించడం, అధ్యక్షుల పనితీరుకు అద్దం పడుతుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మునుగోడు ఉప ఎన్నిక ప్రచారానికి సంస్థాన్ నారాయణపురం విచ్చేసిన ఇతర జిల్లాల నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు సైతం ...గ్రామ శాఖ కు ఇద్దరు అధ్యక్షుల ఏమిటని అవాక్కయ్యారు..! గ్రామ శాఖ కు ఇద్దరు అధ్యక్షులుగా ఎలా ఉంటారనీ, పార్టీ అధిష్టానం దృష్టి కి ఈ విషయం వెళ్లలేదా? అంటూ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. సంస్థాన్ నారాయణపురం లో గ్రామ శాఖకు ఇద్దరు అధ్యక్షులు ఇలాగే కొనసాగితే, రేపు అన్ని గ్రామాల్లో కూడా ఇద్దరు అధ్యక్షులను నియమించాలని స్థానిక నేతలు కోరితే తాము ఏమి సమాధానం చెప్పాలంటూ వారు విస్మయాన్ని వ్యక్తం చేశారు . ఈ విషయమై జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి, మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

(మిగతా 2వ పేజీలో)

## పార్టీ అభ్యర్థి గెలుపు కంటే పైసలే ముఖ్యమా?

కూసుకుంట్ల గెలుపు కు పంచాల్సిన డబ్బులు పార్టీ నేతల జేబుల్లోకి...

ఎవరెవరు ఎంత నొక్కేశారో... లెక్కలతో సహా...

వార్త మిర్రర్ దినపత్రిక... రేపటి సంచికలో

# ఢిల్లీ లిక్కర్ స్కాంలో శరత్‌రెడ్డి అరెస్టు

### అరబిందో, ట్రైడెంట్‌లకు ఆయన డైరెక్టర్

ఏపీ సీఎం జగన్‌కు అత్యంత సన్నిహితుడు

శరత్‌తోపాటు మద్యం వ్యాపారి వినయ్ బాబు అరెస్టు

ఈ కేసులో శరత్ కింగ్ పిన్.. 60 కోట్లకు పైగా లబ్ది

కోర్టుకు స్పష్టం చేసిన ఈడీ తరపు న్యాయవాది

మా ఉద్యోగిని హింసించడంతో భయపడుతున్నారు

కోర్టుకు ఫిర్యాదు చేసిన శరత్ తరపు న్యాయవాది




న్యూఢిల్లీ : ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో మనీ లాండరింగ్ కోణంపై దర్యాప్తు జరుపుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచింది. ఈ కుంభకోణంలో ప్రమేయమున్న అరబిందో ఫార్మా, ట్రైడెంట్ లైఫ్ సైన్సెస్ సంస్థల డైరెక్టర్ పెనక శరత్ చంద్రారెడ్డిని గురువారం ఢిల్లీలో అరెస్టు చేసింది. ఆయనతోపాటు ఈ కేసుతో సంబంధమున్న మద్యం వ్యాపారి, ఫ్రెంచి మద్యం కంపెనీ పెర్నాడ్ రికార్డ్ ఢిల్లీ రీజినల్ హెడ్ వినయ్‌బాబును కూడా అదుపులోకి తీసుకుంది. అంతకు ముందు కొన్ని గంటలపాటు వారిద్దరినీ విచారించిన ఈడీ.. అనంతరం పీఎంఎల్ఏ చట్టం కింద అరెస్టు చేసింది. శరత్ చంద్రా రెడ్డి వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డికి బంధువు మాత్రమే కాకుండా ఏపీ సీఎం జగన్‌కు అత్యంత సన్నిహితుడు కూడా. ఇక, అరెస్టు తర్వాత శరత్ చంద్రా రెడ్డి, వినయ్ బాబులను గురువారం మధ్యాహ్నం రౌజ్ అవెన్యూ కోర్టులోని సీబీఐ ప్రత్యేక న్యాయమూర్తి ఎంకే నాగ్‌పాల్ ఎదుట హాజరు పరిచారు. 14 రోజుల కస్టడీకి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. విచారణ జరిపిన న్యాయమూర్తి 7 రోజులపాటు ఈడీ కస్టడీకి అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతి 24 గంటలకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలని, ప్రతి రోజు కొద్ది సమయం శరత్ చంద్రా రెడ్డి తన సతీమణిని కలుసుకోవచ్చని న్యాయమూర్తి పేర్కొన్నారు. కస్టడీలో ఇంటరాగేషన్‌ను వీడియో తీయాలని ఆయన తరపు న్యాయవాదులు విజ్ఞప్తి చేయగా.. సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం సీసీటీవీ పర్యవేక్షణలో విచారణ జరపాలని న్యాయమూర్తి ఆదేశించారు. ఇక, ఇంటి భోజనాన్ని అనుమతించాలన్న న్యాయవాదుల అభ్యర్థనను న్యాయమూర్తి తిరస్కరించారు. "ప్రత్యేక ఆహారాన్ని తీసుకోవాలని డాక్టర్లు సూచించనిదే ఇంటి భోజనాన్ని అనుమతించలేము. భద్రతా సమస్యలు ఏర్పడతాయి. ఎవరైనా కుట్ర చేసే అవకాశం ఉంటుంది" అని వ్యాఖ్యానించారు. ఈడీ దాఖలు చేసిన కస్టడీ పిటిషన్‌పై విచారణ సందర్భంగా వాడి వేడి వాదనలు జరిగాయి.

## ఉపాధిపై గ్రానైట్ బండ!

లక్ష మంది జీవనాన్ని దెబ్బతీసే కుట్ర

బీజేపీ ఫిర్యాదు.. వాలిపోతున్న ఈడీ

బ్రాండ్ విలువ పడిపోయేలా చర్యలు

ఎగుమతి కష్టమంటున్న వ్యాపారులు

కరీంనగర్ : ఆవిర్భవించిన ఎనిమిదేండ్లలోనే ఆకాశమే హద్దుగా ఎదుగుతున్న తెలంగాణను నడిపించే చోదకశక్తులపై కేంద్రానికి కన్నుకుట్టింది. లక్ష మందికి ఉపాధి కల్పిస్తూ, రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రానైట్ రంగాన్ని దెబ్బతీయాలనే కుట్రతోనే కరీంనగర్ కేంద్రంగా గ్రానైట్ ఏజెన్సీలపై ఈడీ రైడ్స్ సాగుతున్నాయనే

2లో

## తెలుగు రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్షులుగా బీసీలు

వెనకబడిన వర్గాలకు పార్టీ రుణపడి ఉంటుంది..

బీసీలే టీడీపీకి వెన్నెముక

హైటెక్‌సిటీ కట్టకపోతే తెలంగాణకు ఇంత తలసరి ఆదాయం సాధ్యమేనా?: టీడీపీ అధినేత చంద్రబాబు

రాష్ట్రంలో పార్టీకి పూర్వ వైభవం తేవాలని ఆకాంక్ష..

పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా కాసాని బాధ్యతల స్వీకరణ

కళకళలాడిన ఎన్టీఆర్ భవన్..

టీఆర్ఎస్ నుంచి పలువురి చేరిక



2లో

2లో



## నేడు ప్రధానితో పవన్ భేటీ!

విశాఖ రావాలని జనసేనానికి కబురు

బీజేపీ ముఖ్య నేతలతో మోదీ సమావేశం

ఆ తర్వాత పవన్‌ను కలిసే అవకాశం

## నేడు ప్రధానితో పవన్ భేటీ!

(మొదటి పేజీ తరువాయి)

అమరావతి/విశాఖపట్నం, : ప్రధాని మోదీతో జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ భేటీ కానున్నారు. శుక్రవారం సాయంత్రం నుంచి విశాఖపట్నంలో అందుబాటులో ఉండాలని జనసేనానికి బీజేపీ నుంచి సమాచారం అందింది. నేవీ అతిథిగృహం ఐఎన్ఎస్ చోళాలో శుక్రవారం రాత్రి 8.30 గంటలకు బీజేపీ రాష్ట్ర ముఖ్య నేతలతో మోదీ సమావేశం కానున్నారు. ఆ తర్వాత పవన్‌ను విందు భేటీలో కలుస్తారని తెలిసింది. ఒకవేళ ఆ సమయంలో కుదరకపోతే శనివారం ఉదయం అల్పాహారం సమయంలో కలుసుకునే అవకాశం ఉంది. రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు, వైసీపీ అరాచక పాలనను జనసేనాని ఈ సందర్భంగా ప్రధానికి వివరిస్తారని సమాచారం. అలాగే రాష్ట్ర బీజేపీ నేతలతో వచ్చిన గ్యాప్.. పవన్‌ను సరిగా ఉపయోగించుకోవడం లేదంటూ సీనియర్ నేత కన్నా లక్ష్మీనారాయణ చేసిన వ్యాఖ్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చే అవకాశం ఉంది. ప్రధానిని కలిసేందుకు శుక్రవారం మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రత్యేక విమానంలో పవన్ హైదరాబాద్ నుంచి విశాఖ చేరుకోనున్నారు. ఆదివారం వరకూ నగరంలోనే ఉంటారు. ఈ భేటీపై జనసేన స్పందించకపోవడం గమనార్హం. ఈ నెల 12, 13, 14 తేదీల్లో జగన్న ఇళ్లు, టిడ్కో ఇళ్లపై ఆ పార్టీ ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది. ఈ మూడు రోజుల్లో ఒక రోజు పవన్ విశాఖ లేదా విజయవాడలో టిడ్కో ఇళ్లను పరిశీలించనున్నారు. 2014 ఎన్నికల తర్వాత మోదీ, పవన్ ఇప్పటి వరకూ కలవలేదు. కొన్నాళ్ల కిందట భీమవరంలో జరిగిన అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలకు రావాలని పీఎంవో నుంచి ఆయనకు సమాచారం వచ్చింది. కానీ ఆహ్వానం ఆలస్యంగా అందడంతో పవన్ భీమవరం సభకు రాలేదు. ఇలాంటి పరిస్థితుల్లో మూడేళ్ల తర్వాత శుక్రవారం వారిద్దరూ సమావేశం కానున్నారు. రాష్ట్రంలో కలిసి పనిచేసేందుకు రూట్ మ్యాప్ ఇవ్వాలని మూడేళ్లుగా పవన్ అడుగుతూనే ఉన్నారు. ఇంతవరకు దానిపై స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో మోదీ, బీజేపీ అంటే తనకు గౌరవమున్నా.. ఎవరికీ లోబడి ఉండనని.. రాష్ట్రం కోసం సొంత నిర్ణయాలు తీసుకుంటానని పవన్ ప్రకటించడం.. ఆయన విశాఖ పర్యటనను పోలీసులు అడ్డుకోవడం.. విజయవాడలో ఆకస్మికంగా టీడీపీ అధినేత చంద్రబాబు ఆయన్ను కలిసి.. ఉమ్మడిగా పోరాడాలని నిర్ణయించుకోవడం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి.

## తెలుగు రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్షులుగా బీసీలు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: వెనకబడిన వర్గాలే తెలుగుదేశం పార్టీకి వెన్నెముక అని పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు చెప్పారు. ఏపీ, తెలంగాణల్లో పార్టీ అధ్యక్షులుగా బీసీలు ఉండడమే ఇందుకు నిదర్శనమని తెలిపారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లతో నాంది పలికింది టీడీపీనే అన్నారు. బీసీలకు పార్టీ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. 74 కులాలను ఏకతాటిపైకి తెచ్చి బడుగులకు ఎనలేని సేవలందించిన కాసాని జ్ఞానేశ్వర్ నాయకత్వంలో తెలంగాణలో టీడీపీకి పూర్వవైభవం రావాలని ఆకాంక్షించారు. నాడు టీడీపీ ప్రభుత్వం వేసిన పునాది కారణంగానే ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర తలసరి ఆదాయం దేశంలోనే (ఢిల్లీ, గోవా మినహాయిస్తే) అత్యధికంగా ఉందని, ఇక్కడ భూమి విలువ కూడా అనూహ్యంగా పెరిగిందని చంద్రబాబు చెప్పారు. హైటెక్‌సిటీ, ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం వంటి అభివృద్ధి పనులు చేపట్టకపోతే ఇంత తలసరి ఆదాయం (రూ.2,78,833) సాధ్యమయ్యేదా? అని ప్రశ్నించారు. తాను ముందుచూపుతో చేపట్టిన కార్యక్రమాలను రాజశేఖర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, రోశయ్యతో పాటు ప్రస్తుత సీఎం కేసీఆర్ కొనసాగించడం అభినందనీయమన్నారు. తాను చేపట్టాను కాబట్టి, వాటిని వారు కూల్చివేస్తే పరిస్థితి ఎలా ఉండేదని అన్నారు. తెలంగాణ గడ్డపై టీడీపీని ఆశీర్వదించాలని కోరారు. గురువారం ఎన్టీఆర్‌భవన్‌లో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో చంద్రబాబు సమక్షంలో కాసాని జ్ఞానేశ్వర్ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ.. తెలంగాణలో పార్టీ అభివృద్ధికి కాసాని సేవలు ఉపయోగపడతాయన్నారు. బక్కని నర్సింలు కూడా పార్టీ అధ్యక్షుడిగా సమర్థంగా పనిచేశారని చెప్పారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా బీసీలు, మహిళలను రాజ్యాధికారంలో భాగస్వాములను చేశామని తెలిపారు. అప్పట్లో కాసాని లాంటివాళ్లు జడ్పీ ఛైర్మన్లు కాగలిగారంటే అది టీడీపీ వల్లేనని చెప్పారు. "నేను హైదరాబాద్ నిర్మించానని కొంతమంది అంటున్నారు. అది కరెక్టు కాదు. నేను అభివృద్ధి చేసిందీ, పేరు పెట్టిందీ సైబరాబాద్. ఆ తర్వాత హైదరాబాద్ రూపురేఖలే మారిపోయాయి" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఆది నుంచీ తెలంగాణలో గట్టి పునాదులున్న పార్టీ తెలుగుదేశం అని.. ఊరూరా పసుపు జెండా ఎగరేయాలని, రాష్ట్రంలో పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను కేంద్రం, తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాల్సి ఉందన్నారు.

## యూజీసీ నిబంధనలు పాటించాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

నివృత్తి చేయడం కోసం మంత్రి సబిత గురువారం సాయంత్రం రాజ్‌భవన్‌కు వెళ్లి ఆమెతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. మంత్రి వెంట రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, సాంకేతిక విద్య కమిషనర్ నవీన్‌మిత్తల్ తదితరులు ఉన్నారు. వర్సిటీల్లో ఖాళీల భర్తీ కోసం ప్రభుత్వం ప్రత్యేక నియామక బోర్డును ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ బోర్డుకు అధికారాలను కల్పించడం కోసం యూనివర్సిటీల సవరణ బిల్లును తీసుకువచ్చారు. అసెంబ్లీలో ఆమోదించిన ఈ బిల్లును గవర్నర్ ఆమోదం కోసం పంపించారు. అయితే.. ఈ బిల్లును గవర్నర్ ఆమోదించలేదు. దీనిపై కొన్ని సందేహాలు ఉన్నాయని, వాటిని విద్యా శాఖ మంత్రి నివృత్తి చేయాలని ప్రభుత్వానికి లేఖ రాశారు. ఈ అంశం రాజకీయ ప్రాధాన్యాన్నిసంతరించుకుంది. ఈ నేపథ్యంలోనే.. మంత్రి సబితాఇంద్రారెడ్డి అధికారులతో సహా గవర్నర్‌ను కలిసి, ఆమె సందేహాలను నివృత్తి చేశారు. సుమారు 45 నిమిషాల పాటు జరిగిన వీరి భేటీలో.. గవర్నర్ పలు అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాల దృష్ట్యానే తాను ఈ బిల్లుపై వివరణ అడుగుతున్నట్టు గవర్నర్ స్పష్టం చేశారు. నియామకాల్లో యూజీసీ నిబంధనలను పాటించాలనడంతోపాటు.. విశ్వవిద్యాలయాల్లోని హాస్టల్, లేబొరేటరీ, లైబ్రరీ సౌకర్యాలను, డిజిటల్ వనరులను, మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని సూచించారు. భేటీ సందర్భంగా ఈ బిల్లుపై గవర్నర్ కొన్ని సందేహాలను వ్యక్తం చేసినట్టు తెలిసింది. ముఖ్యంగా.. గతం లో ఉన్న పద్ధతి ప్రకారం నియామకాలను చేపట్టవచ్చు కదా? కమిటీల ద్వారా చేయడానికి అభ్యంతరమేమిటీ? కొత్తగా బోర్డు ఎందుకు ఏర్పాటు చేశారు? తాజా నిర్ణ యం ద్వారా వర్సిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బతినదా? యూజీసీ మార్గదర్శకాల ను పాటించారా? తదితర ప్రశ్నలను గవర్నర్ అడిగిన ట్టు సమాచారం. దీనికి మంత్రి.. గత విధానంలో కొన్ని లోపాలున్నాయని.. వాటిని అధిగమించడానికే బోర్డును తీసుకొచ్చామని చెప్పినట్టు తెలుస్తోంది.

# సెమీస్‌లో భారత్ ఓటమి

(మొదటి పేజీ తరువాయి)

అడిలైడ్: భారత జట్టు రాత మారలేదు. టోర్నీ ఆసాంతం రాణించి.. కీలక తరుణంలో చేతులెత్తేసే అలవాటును టీ20 ప్రపంచకప్‌లోనూ కొనసాగించిన టీమ్ఇండియా అందుకు తగ్గ మూల్యం చెల్లించుకుంది. నిరుడు యూఏఈ వేదికగా జరిగిన వరల్డ్ కప్‌లో గ్రూప్ దశలోనే వెనుదిరిగిన భారత్.. ఈ సారి సెమీస్‌లో ఇంటిబాట పట్టింది. కప్పు కొట్టాలనే లక్ష్యంతో ఆసీస్‌లో అడుగుపెట్టిన రోహిత్ సేన గురువారం జరిగిన సెమీఫైనల్లో ఇంగ్లండ్ చేతిలో 10 వికెట్ల తేడాతో ఓటమి పాలైంది. టాస్ గెలిచిన ఇంగ్లండ్.. టీమ్ఇండియాకు బ్యాటింగ్ అప్పగించింది. ఓపెనర్లు మరోసారి విఫలమవడంతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 168 పరుగులు చేయగలిగింది. అడిలైడ్‌లో అద్భుత రికార్డు కొనసాగిస్తూ మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ (40 బంతుల్లో 50బీ 4 ఫోర్లు, ఒక సిక్సర్) మరో అర్ధశతకంతో చెలరేగగా.. స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా (33 బంతుల్లో 63బీ 4 ఫోర్లు, 5 సిక్సర్లు) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. రాహుల్ (5) నిరాశ పరచగా.. కెప్టెన్ రోహిత్ శర్మ (28 బంతుల్లో 27) పరుగులు చేసేందుకు ఇబ్బంది పడ్డాడు. ఫుల్ ఫామ్‌లో ఉన్న సూర్యకుమార్ యాదవ్ (14) స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోవడంతో భారత జట్టు తక్కువ స్కోరుకే పరిమితమైంది. ఇంగ్లండ్ బౌలర్లలో జోర్డాన్ మూడు వికెట్లు పడగొట్టాడు. అనంతరం లక్ష్యఛేదనలో ఇంగ్లండ్ 16 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 170 పరుగులు చేసింది. ఓపెనర్లు జోస్ బట్లర్ (49 బంతుల్లో 80 నాటౌట్‌బీ 9 ఫోర్లు, 3 సిక్సర్లు), అలెక్స్ హేల్స్ (47 బంతుల్లో 86 నాటౌట్‌బీ 4 ఫోర్లు, 7 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. మన బౌలర్లు ఒక్కటంటే ఒక్క వికెట్ పడగొట్టలేకపోయారు. హేల్స్‌కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. అంతర్జాతీయ టీ20ల్లో 4 వేల పరుగుల మైలురాయి దాటిన తొలి క్రికెటర్‌గా విరాట్ కోహ్లీ (4008) చరిత్రకెక్కాడు. రోహిత్ (3853), రెండో స్థానంలో ఉన్నాడు.

**అక్కడే పోయింది..:** ఫీల్డింగ్ నిబంధనలను అనుకూలంగా మార్చుకుంటూ..



పవర్‌ప్లేలో దంచికొట్టాల్సింది పోయి.. వికెట్లు కాపాడుకునే ధోరణిలో ఆడటమే టీమ్ఇండియా కొంపముంచింది. మనవాళ్లు ఒక్క బౌండ్రీ కొట్టేందుకు నానా తంటాలు పడుతుంటే.. ఇంగ్లండ్ ఓపెనర్లు క్రీజులో అడుగుపెట్టడంతోనే బాదుడే పరమావధిగా చెలరేగిపోయారు. పవర్‌ప్లేలో రోహిత్‌సేన 38 పరుగులు చేస్తే.. ఇంగ్లండ్ 63 రన్స్ రాబట్టింది. అక్కడే మ్యాచ్ ఫలితం తేలిపోయింది. ఇక స్పిన్నర్లను సమర్థవంతంగా ఎదుర్కొంటారనే పేరున్న భారత ఆటగాళ్లు.. రషీద్, లివింగ్‌స్టోన్ బౌలింగ్‌లో ఆడేందుకు తీవ్రంగా ఇబ్బంది పడటం గమనార్హం. ఈ ఇద్దరు కలిసి వేసిన 7 ఓవర్లలో 41 పరుగులే చేసిన టీమ్ఇండియా ఒక వికెట్ కోల్పోగా.. అశ్విన్, అక్షర్ కలిసి 6 ఓవర్లలోనే 57 పరుగులు సమర్పించుకున్నారు. తుది జట్టులో లెగ్‌స్పిన్నర్ లేకపోవడం కూడా ఇంగ్లండ్ ఓపెనర్లకు కలిసొచ్చింది. భారత ఇన్నింగ్స్‌లో 42 డాట్‌బాల్స్ (7 ఓవర్లు) నమోదు కావడంతో ఒత్తిడి అధికమైంది. ఆఖరి 4 ఓవర్లలో పాండ్యా జోరుతో 58 పరుగులు పిండుకున్నా.. ఇంగ్లండ్ ఓపెనర్ల ఊచకోత ముందు అది సరిపోలేదు. మన ఓపెనర్లు పరుగులు చేసేందుకు ఆపసోపాలు పడ్డ చోట.. ఇన్నింగ్స్ ఎలా నిర్మించాలో ఇంగ్లండ్ ఆటగాళ్లు చేతల్లో చూపెట్టారు.

## ఢిల్లీ లిక్కర్ స్కాంలో శరత్‌రెడ్డి అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

ఈ కేసులో శరత్ చంద్రా రెడ్డి సూత్రధారి (కింగ్ పిన్) అని ఈడీ తరఫు న్యాయవాదులు స్పష్టం చేశారు. "ఢిల్లీ లిక్కర్ పాలసీ ప్రకారం.. ఒక వ్యక్తికి రెండుకు మించి రిటైల్ జోన్లు ఉండరాదు. కానీ, శరత్ 5 జోన్లు పొందారు. ఇది పాలసీ ఉల్లంఘనే. అలాగే, ఒక పెద్ద కార్టల్‌లో శరత్ చంద్రా రెడ్డి కీలక భాగస్వామి. హోల్‌సేల్ డిస్ట్రిబ్యూటర్ అయిన ఇండో స్పిరిట్ కంపెనీలో బినామీ సంస్థల ద్వారా పెట్టుబడులు పెట్టారు. కేసులో నిందితుడు విజయ్ నాయర్, ఇతరులతో కలిసి కుట్ర పన్నారు. ఈ వ్యవహారంలో రూ.3.5 కోట్ల మేర చేతులు మారాయి. దాదాపు రూ.60 కోట్ల మేర శరత్ చంద్రా రెడ్డి లబ్ధి పొందారు" అని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. డిజిటల్ సాక్ష్యాలను నాశనం చేయడానికి కూడా శరత్ రెడ్డి ప్రయత్నించారని, ప్రాథమికంగా ఈ కేసులో శరత్ చంద్రా రెడ్డి కీలక వ్యక్తిగా తాము గుర్తించామని స్పష్టం చేశారు. ఈ కేసుతో 34 మంది వీఐపీలకు సంబంధం ఉందని భావిస్తున్నామని, వారిలో ప్రధాన నిందితులతోపాటు మద్యం వ్యాపారులు, ప్రభుత్వాధికారులు, ఢిల్లీ ఎక్సైజ్ మంత్రి తదితరులు ఉన్నారని చెప్పారు. డిజిటల్ సాక్ష్యాధారాలను ధ్వంసం చేయడమే ధ్యేయంగా వారంతా 140 మొబైల్ ఫోన్ల (వాటి విలువ రూ.1.20 కోట్లు)ను మార్చారని తెలిపారు. నిజానికి, ఢిల్లీ మద్యం పాలసీని గత ఏడాది జూలై 5న విడుదల చేశారని, కానీ, కొంతమంది మద్యం వ్యాపారులకు రెండు నెలల ముందుగా అంటే మే 31వ తేదీనే లీక్ చేశారని కోర్టుకు వివరించారు. వినయ్ బాబు ఈమెయిల్ ఖాతాను విశ్లేషించినప్పుడు ఆయనకు చాలా ముందుగానే మద్యం పాలసీ అందిందని, దానిలో ఎప్పటికప్పుడు జరుగుతున్న మార్పులు కూడా ఆయనకు తెలుస్తున్నాయన్న విషయం తమకు తెలిసిందని చెప్పారు. కాగా, శరత్ చంద్రా రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది మను శర్మ వాదిస్తూ.. ఈ కేసులో శరత్‌ను కస్టడీకి ఇవ్వాల్సిన అవసరం లేదని, కేవలం జరిగిన నేరాన్ని సమర్థించేలా కస్టడీ అప్లికేషన్ ఉందని అన్నారు. గతంలో శరత్ కంపెనీకి చెందిన ఒక ఉద్యోగిని విచారించారని, ఆయన చెప్పిన వివరాల ఆధారంగా మాత్రమే శరత్‌ను ఈడీ విచారిస్తోందని, ఆయనకు వ్యతిరేకంగా డాక్యుమెంటరీ సాక్ష్యాధారాలు లేవని వివరించారు. దాంతో, 'డాక్యుమెంటరీ ఆధారాలు ఉన్నాయా?' అని న్యాయమూర్తి ప్రశ్నించారు. దానికి ఈడీ తరఫు న్యాయవాది స్పందిస్తూ.. తమ వద్ద వాంగ్మూలాలు ఉన్నాయని, అవి సాక్ష్యాధారాలుగా చెల్లుతాయని సమాధానమిచ్చారు. శరత్ రెడ్డి కంపెనీకి చెందిన చందన్ అనే ఉద్యోగిని ఈడీ విచారించిందని, ఆ సమయంలో ఈడీ అధికారులు హింసించారని, కొట్టారని కోర్టులో విచారణ సందర్భంగా శరత్ రెడ్డి తరఫు న్యాయవాది మను శర్మ ఆరోపించారు. దానిని ఈడీ న్యాయవాది ఖండించారు. తమకు అలాంటి ఫిర్యాదు ఏమీ రాలేదని స్పష్టం చేశారు. అయితే, ఈడీ అధికారులు కొట్టడంతో చందన్‌కు ఒక చెవి పూర్తిగా వినికిడి కోల్పోయిందని, ఇలాంటి పరిస్థితుల్లో ఈడీ కస్టడీలో శరత్ ఉండడం క్షేమం కాదని వాదించారు. దాంతో, చందన్‌ను కొట్టిన విషయాన్ని న్యాయపరంగా ఎదుర్కోవాలని న్యాయమూర్తి సూచించారు. ఈ సందర్భంగా, శరత్ రెడ్డి కంపెనీ సిబ్బంది భయపడుతున్నారని మను శర్మ చెప్పగా.. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారికి భయం ఉండడం మంచిదేనని ఈడీ న్యాయవాది బదులిచ్చారు. ఈ సందర్భంగా జోక్యం చేసుకున్న న్యాయమూర్తి.. "కొంత భయం మంచిదే.

## ఉపాధిపై గ్రానైట్ బండ!



అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముప్పేట దాడిచేసి గ్రానైట్ పరిశ్రమలను మూతపడేలా చేయటమే ఈ దాడుల వెనుక ఉద్దేశమని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో 30 ఏండ్ల క్రితం గ్రానైట్ వ్యాపారం ప్రారంభమైంది. ప్రస్తుతం 200కుపైగా క్వారీలు, 400కు పైగా కటింగ్ యంత్రాలు నడుస్తున్నాయి. వీటిపై ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మంది వరకు ఉపాధి పొందుతున్నారు. క్వారీల నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి ఏటా 250 కోట్లకుపైగా రాయల్టీ రూపంలో సమకూరుతున్నది. రూ.450 కోట్ల వరకు జీఎస్టీ చెల్లింపులు జరుగుతున్నాయి. క్వారీల్లో వెలికితీసిన గ్రానైట్‌ను మైనింగ్ అధికారులు కొలత వేసి పన్ను విధిస్తారు. డబ్బు చెల్లించాక అనుమతి పత్రాలు ఇస్తా రు. తర్వాత వాణిజ్య పన్నులశాఖ నుంచి రవాణా అనుమతి పత్రాలు జారీఅయ్యాక వే బ్రిడ్జిల్లో తూకం వేసి రైల్వేస్టేషన్లకు చేరుస్తారు. రైల్వే అధికారులు తిరిగి వే బ్రిడ్జిపై కొలిచాకే రసీదు ఇస్తారు. అక్కడి నుంచి ఓడరేవుకు చేరాక నౌకల ద్వారా రవాణాచేసే ఖనిజాన్ని తిరిగి వేమెంట్ చేసి షిప్పింగ్ బిల్, బిల్ ఆఫ్ లోడింగ్ జారీచేస్తారు. ఈ ప్రక్రియ తర్వాతే గ్రానైట్ ఖనిజం ఇతర దేశాలకు రవాణా అవుతుంది. 2011 మే 9న కాకినాడ పోర్టులో మైనింగ్ అధికారులు అనుమతించిన మెటీరియల్‌కు, పోర్టులో ఉన్న మెటీరియల్‌కు కొలతల్లో తేడాలున్నట్టు అప్పటి ఉమ్మడి ఏపీ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్ గుర్తించారు. తేడా విలువలను చెల్లించాలంటూ కరీంనగర్ నుంచి సరఫరా చేసిన 9 గ్రానైట్ ఎగుమతి ఏజెన్సీలకు నోటీసులు జారీచేశారు. మైనింగ్ నిబంధనల ప్రకారం1o1 పద్ధతిలో అపరాధ రుసుం చెల్లించారు. 2008 నుంచి 2011 వరకు కరీంనగర్, ప్రస్తుత పెద్దపల్లి జిల్లా రాఘవాపూర్ రైల్వేస్టేషన్ల ద్వారా కాకినాడ పోర్టుకు రవాణా చేసిన గ్రానైట్ మెటీరియల్ వివరాలను సేకరించి 9 ఏజెన్సీలకు అపరాధరుసుంతో కలిపి 1o5 పద్ధతిలో చెల్లించాలని అప్పటి ప్రభుత్వం ఆదేశించింది. ఆ ఏజెన్సీలు ప్రభుత్వాన్ని ఆశ్రయించగా రాఘవాపూర్ నుంచి సరఫరా అయిన ఖనిజానికి 1o1 పద్ధతిలో చెల్లించాలనటంతో ఆ మేరకు చెల్లింపులు చేశారు. కరీంనగర్ స్టేషన్ నుంచి సరఫరా అయినా గ్రానైట్‌కు కూడా కొన్ని ఏజెన్సీలు డబ్బు చెల్లించగా కొన్ని ఏజెన్సీలు నోటీసులను చాలెంజ్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించగా విచారణ కొనసాగుతున్నది. ఇవేకాకుండా మరో రూ.124 కోట్లకు ఐదు రెట్ల అపరాధ రుసుం కలిపి రూ.750 కోట్లు చెల్లించాలని మరోసారి నోటీసులు ఇచ్చారు. నోటీసుల్లో చూపిన రూ.124 కోట్లలో రూ.70 కోట్లు ముందుగానే చెల్లించామని, మినహాయించకుండా మళ్లీ నోటీసులు ఇవ్వటంపై ఏజెన్సీలు న్యాయపోరాటం చేస్తున్నాయి. రాష్ట్ర మైనింగ్ శాఖ దీనిపై మదింపు చేస్తున్నదని, తేడాలు వస్తే చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని 230 గ్రానైట్ క్వారీ యజమానులు ప్రకటించారు. ఫిర్యాదులతో దెబ్బతీసే కుట్ర కరీంనగర్ నుంచి ఎంపీగా గెలిచిన బండి సంజయ్ 2019 జూలై 19న అప్పటి కేంద్ర మైన్స్ అండ్ మినరల్స్ మంత్రి ప్రహ్లాద్‌జోషికి ఈ విషయంపై ఫిర్యాదుచేశారు.

## హవ్వ...టీఆర్ఎస్ గ్రామ శాఖకు ఇద్దరు అధ్యక్షులా?

తక్షణమే స్పందించి సంస్థాన్ నారాయణపురం గ్రామ శాఖకు ఇద్దరు అధ్యక్షులలో ఒకరిని తొలగించి, ఒక్కరినే నియమించి పార్టీ విధివిధానాలను గౌరవించాలని కార్యకర్తలు కోరుతున్నారు. చూడాలి మరి... నారాయణపురం గ్రామ శాఖ కు ఇద్దరు అధ్యక్షులనే కొనసాగిస్తారో... ఒక్కరినే నియమించుకుంటారో అన్నది ఆసక్తికరంగా మారింది.

**సంస్థాన్ లో బిజెపి ఆధిక్యం**

సంస్థాన్ నారాయణపురం పట్టణ కేంద్రంలో మొత్తం ఏడు బూతులు ఉన్నాయి. ఇందులో బిజెపికి ఆధిక్యం లభించగా, కేవలం నామ మాత్రమే టిఆర్ఎస్ కు స్వల్ప ఆధి కృత లభించింది. సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ గా టిఆర్ఎస్ కు చెందిన నాయకుడు కొనసాగుతుండగా, మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలిగా గ్రామానికి చెందిన నాయకురాలే కొనసాగుతున్నారు. ఇక సింగల్ విండో చైర్మన్ గా సైతం టిఆర్ఎస్ నాయకుడే కొనసాగుతున్నారు. టిఆర్ఎస్ కు మద్దతు ఇచ్చిన సిపిఐ పార్టీకి చెందిన నాయకుడు ఎంపీటీసీగా ఉన్నారు. అయినా కూడా, సంస్థాన్ నారాయణపురం పట్టణ కేంద్రంలో బిజెపి స్పష్టమైన ఆదికృతను సాధించి, టిఆర్ఎస్ పై తన ఆధిపత్యాన్ని నిరూపించుకుంది. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం లో రెండు ఎంపీటీసీ స్థానాలు ఉండగా, ఒక ఎంపీటీసీ స్థానానికి మంత్రి గంగుల కమలాకర్, మరొక ఎంపీటీసీ స్థానానికి మంత్రి జనార్దన్ రెడ్డిలు ఇన్చార్జీలుగా వ్యవహరించారు. స్థానికంగా టిఆర్ఎస్ కూడా సంస్థాగతంగా ఎంతో పటిష్టంగా ఉంది. ఇన్ని వనరులు ఉన్నప్పటికీ కూడా ఓట్ల సాధనలో టిఆర్ఎస్ వెనుకబడి పోవడానికి పార్టీలోని కోవర్టులే కారణమని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వర్గీయులు నివేదికలను సిద్ధం చేసి, పార్టీ అధిష్టానానికి అందజేయాలని యోచిస్తున్నారు.

## ఐటీ, ఈడీ దాడులపై కేసీఆర్ చర్చ

హైదరాబాద్: ఐటీ, ఈడీ దాడుల నేపథ్యంలో.. చోటుచేసుకుంటున్న పరిణామాలపై సీఎం కేసీఆర్ చర్చించారు. గ్రానైట్ కేసులకు సంబంధించిన వ్యవహారంలో రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నివాసాలు, సంస్థల్లో ఈడీ సోదాలు చేసింది. ఈ నేపథ్యంలో గురువారం వీరిద్దరినీ సీఎం హుటాహుటిన ప్రగతిభవన్‌కు పిలిపించారు. చాలాసేపు మాట్లాడారు. ఈ దాడులకు కౌంటర్‌గా ఏం చేయాలన్న దానిపై చర్చించారు. కాగా, ఈ చర్చల్లో కొందరు మంత్రులు, పలువురు టీఆర్ఎస్ నాయకులు కూడా పాల్గొన్నట్లు సమాచారం. సీఎం కేసీఆర్ డిసెంబరులో దేశ రాజధాని ఢిల్లీలో ఒక బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు. డిసెంబరు 9న లేదా 12న ఈ సభ ఉండే అవకాశాలున్నాయి. టీఆర్ఎస్ పేరు మార్పిడి పూర్తయి బీఆర్ఎసగా మారుతున్న నేపథ్యంలో ఈ సభను జాతీయ స్థాయిలో నిర్వహించాలనిఏర్పాట్లు చేస్తున్నారు. రైతు సంఘాల నేతలతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులను కూడా ఈ సభకు ఆహ్వానించనున్నారు.

# మౌలాలి డివిజన్‌లో పర్యటించిన ఎమ్మెల్యే

## సమస్యల పరిష్కారానికి కృషి: మైనంపల్లి



వార్తా మిర్రర్, మల్కాజ్గిరి : నియోజకవర్గ పరిధిలో నెలకొన్న సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. గురువారం మౌలాలి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ లో ఎమ్మెల్యే పర్యటించి కాలని నెలకొన్న సమస్యలను కాలనీవాసుల నడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు రోడ్డు,డ్రైనేజి,పోల్స్ షిఫ్టింగ్ కమ్యూనిటీ హాల్ , మంచినీటి సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే కాలనీ లో నెలకొన్న సమస్యలను సంబంధిత విభాగం అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, ఏఈ ,మౌలాలి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ లో ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత రావు గారు పర్యటించడం జరిగింది కాలని వాసులు రోడ్డు,డ్రైనేజి,పోల్స్ షిఫ్టింగ్ కమ్యూనిటీ హాల్ తదితర మంచినీటి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత రావు గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. వెంటనే సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, ఏఈ మాధులత, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, ఆమీనుద్దీన్,సతిష్ కుమార్,గుండా నిరంజన్,భాగ్యనంద్ రావు, సత్తయ్య, సంతోష్ నాయుడు,మందభాస్కర్,చందు,ఇబ్రహీం,హబీబుద్దీన్, ఆదినారాయణ, గౌలికర్ దినేష్, రఘుయాదవ్,సంతోష్ గుప్త,మేముధ బేగం తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం




మిర్యాలగూడ వార్త మిర్రర్ : మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో గురువారం జేఎన్టీయూహెచ్ కరికులం లో భాగంగా 2022 విద్యా సంవత్సరం కుగాను మొదటి సంవత్సరంలో చేరిన బీటెక్ , ఎంబీఏ విద్యార్థినులకు ఓరెంటేషన్ మరియు ఇండక్షన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న విద్యావేత్త, సుమన్ భోక్రే మాట్లాడుతూ వ్యక్తిత్వము , సృజనాత్మకత వంటి అంశాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. మానసికంగా మరియు శారీరకంగా దృఢత్వాన్ని ఏర్పరచుకోవడం వల్ల అనుకున్న లక్ష్యం వైపు ముందుకు సాగవచ్చు అన్నారు . మనోధైర్యంతో మంచి ప్రణాళిక తయారు చేసుకొని ఉన్నత స్థితికి చేరాలన్నారు. మరొక ముఖ్యఅతిథి భారతదేశ మహిళ టీం త్రోబాల్ కెప్టెన్ జి హిందూజా రెడ్డి పాల్గొని విద్యార్థులు విద్య తో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని తెలియజేశారు. కళాశాల చైర్మన్ మహమూద్ ఆలీ మాట్లాడుతూ ఉత్తమ పౌరులుగా క్రమశిక్షణతో మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలన్నారు. డైరెక్టర్ షహలాబూతుల్, ప్రిన్సిపల్ డాక్టర్ కె షాజీ , డాక్టర్ బడేసాహెబ్, హెడ్ వాణి, సుబ్బరాయుడు వివిధ విభాగాధిపతులు పూజ, డాక్టర్ భారతి, కరుణాకర్, రామకృష్ణారెడ్డి మరియు అధ్యాపకులు ,విద్యార్థినులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

## ఆర్డీవో కార్యాలయం ముందు బీసీ నేతల ధర్న

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 10: జిల్లా కేంద్రంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం ముందు బిసి విద్యార్థి యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులతోకలిసి నిరసన కార్యక్రమం తెలిపి ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగాసంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన మునిపట్ల లక్ష్మీనారాయణ, జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షుడు జాజాల రమేష్ మాట్లాడుతూబి.సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని మేస్ చార్జీలు పెంచాలని, పలు సమస్యల పరిష్కారం కొరకై ఉద్యమిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల్ల సంజయ్ సామ్రాట్, మువజన సంఘం పట్టణ అధ్యక్షుడు అధ్యక్షుడు తిరుపురం రాంచందర్, జిల్లా ఉపాధ్యక్షులు గుంటి గంగారాం, కోరుట్ల నియోజకవర్గ నాయకులు బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శికరి గోపికృష్ణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు



# మృతుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు

## సీ ఎల్ శ్రీనివాస్ యాదవ్



తలకొండపల్లి వార్త మిర్రర్ నవంబర్ 10 : తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామానికి చెందిన కటికేల కుమార్ గారు గత పది రోజుల క్రితం మృతి చెందడం జరిగింది. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న టీ. ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సి ఎల్ శ్రీనివాస్ యాదవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 3,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మరియు అదే గ్రామానికి చెందిన వట్టెల అంజమ్మ అనారోగ్యంతో ఈరోజు మరణించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 3,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ యదయ్య గ్రామ కమిటీ అధ్యక్షుడు. హరి మోహన్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ శ్రీశైలం యాదవ్ వార్డు సభ్యులు ఆంజనేయులు కటికల యాదగిరి టిఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షులు కటికెల యాదగిరి టిఆర్ఎస్ నాయకులు మొక్తాల రాఘవేందర్ గౌడ్ కటికేల పెంటయ్య కటికేల కొమురయ్య గణేష్ రమేష్ కిరణ్ శేఖర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ నగర్ సాయిబాబా ఆలయంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

ఎల్లమ్మబండ, వార్త మిర్రర్ నవంబర్ 10 : 124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ నిర్మించిన శ్రీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా కార్పొరేటర్ హారతి పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది, అనంతరం పీజేఆర్ నగర్ వాస్తవాలు వి.రవి ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో వాసుదేవరావు, మహేష్, వెంకటకృష్ణ, సిహెచ్ భాస్కర్, సాయిగౌడ్, సతీష్, తులసిరెడ్డి, రాజ్యలక్ష్మి, సురేఖ, లక్ష్మి, కళమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.





## పెద్ద విద్యార్థులకు అండగా ఉంటా గోలి శ్రీనివాసరెడ్డి

### ఎంబిబిఎస్ విద్యార్థికి ఆర్థిక సాయం చేసిన రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 10 : హైదరాబాదులోని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో వెల్దండ మండలం ఏదమ్మ బండ తండకు చెందిన రవీందర్ తనయుడు లకృతి మెడికల్ కాలేజ్ ఎన్ ఎన్ ఆర్ సంగారెడ్డి మెడికల్ కాలేజీ ఎంబిబిఎస్ సీటు రావడం జరిగింది ఈ సందర్భంగా అతన్ని శాలువాతో సత్కరించి ఎనిమిది వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన ఇకపై పై చదువులకు సహకరిస్తానని తెలియజేసి అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు గుమ్మకొండ రాజు తలకొండపల్లి టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి సీనియర్ నాయకులు తిరుపతయ్య ఆమనగల్ మున్సిపాలిటీ టిఆర్ఎస్ కార్యదర్శి వడ్డెమోని శివకుమార్ పాల్గొన్నారు



## స్మశాన వాటికను పరిశీలించిన వస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ సుజాత నాయక్

రంగారెడ్డి జిల్లా హస్తినాపురం వార్త మిర్రర్ నవంబర్ 10 : హస్తినాపురం డివిజన్ పరిధిలోని నందనవనంలో కాలనీలో గల స్మశాన వాటికను ఈరోజు కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ పరిశీలించడం జరిగింది. అక్కడ స్నానాలు చేయడానికి నీళ్లు ఏర్పాటు అలాగే డ్రైనేజీ పొంగుతున్నడంతో పొంగకుండా పైప్ లైన్ మరమ్మతులు చేయించి స్మశాన వాటిక అభివృద్ధి కొరకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఈ హెము నాయక్ టిఆర్ఎస్ నాయకులు దయ్యాల వెంకటేష్ మదు అనిత కిటు యాదవ్ రామ్ చందర్ నాయక్ శశి తదితరులు పాల్గొన్నారు .

## సోమ భరత్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎలిమినేటి సందీప్ రెడ్డి



యాదాద్రి వార్త మిర్రర్ : తార్నాక విజయ భవన్ లో తెలంగాణ స్టేట్ డైరీ డెవలప్మెంట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా సోమ భారత్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

## కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ తీగల అనిత హరినాథ్‌రెడ్డి



రంగారెడ్డి జిల్లా హస్తినాపురం వార్త మిర్రర్ నవంబర్ 10: మునుగోడు నియోజకవర్గ శాసన సభ్యులుగా ఎన్నికై ప్రమాణస్వీకారం చేసిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి తెలంగాణ శాసన సభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి చాంబర్లో కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన రంగా రెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ డాక్టర్ తీగల అనిత హరినాథ్ రెడ్డి ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## పగిళ్ల నర్సిరెడ్డికి నివాళులు అర్పించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్ వార్తమిర్రర్ : చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం లో ఇటీవల మృతి చెందిన బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ పగిళ్ల నర్సిరెడ్డికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి నా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## కేటీఆర్ ను కలిసిన టిఆర్ఎస్ విద్యార్థి విభాగ రాష్ట్ర నాయకుడు దూదిమెట్ల శివ యాదవ్



చిట్యాల వార్త మిర్రర్ : చిట్యాల మున్సిపాలిటీకి చెందిన టిఆర్ఎస్ విద్యార్థి విభాగ రాష్ట్ర నాయకుడు దూదిమెట్ల శివ యాదవ్ తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కేటీఆర్ ను మునుగోడు బైపోల్ ఎలక్షన్లో విజయం సాధించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది



## రైతులతో మాట్లాడి వాళ్ళ సమస్యలు తెలుసుకుంటున్న ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్

అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 10 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మున్సిపలిటి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎండ పెట్టిన వడ్లను పరిశీలించి రైతులతో మాట్లాడి ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని రైతులను కోరడం జరిగింది. టీఆరెఎస్ ప్రభుత్వం రైతు పక్షం రైతును రాజు చేసే దిశగా మన ప్రియతమా ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారు. రైతులకు ఏమైనా సమస్య ఉన్నా కల్వకుర్తి శాసనసభ్యులు జైపాల్ యాదవ్ అన్న గారి దృష్టికి తీసుకెళ్లి సమస్యను త్వరగా పరిష్కరిస్తామని ఆరుగాలం శ్రమించి పండించిన పంటను వ్యవసాయ మార్కెట్ యార్డులో అమ్ముకోవడానికి తీసుకొచ్చిన ధాన్యాన్ని రైతులు ఎలాంటి ఇబ్బందులు పడుద్దని అధికారులతో ఫోన్లో మాట్లాడిన అమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్ ఈకార్యక్రమంలో వెంకటయ్య,ఉప సర్పంచ్ అయిలా మహేష్ గౌడ్, నరేందర్ నాయక్, కృష్ణయ్య శ్రావణ్, రైతులు తదితరులు ఉన్నారు



## టిఎస్ఐఐసి చైర్మన్‌ని కలిసిన బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 10 : రంగారెడ్డి జిల్లా హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఛైర్మన్ టి ఎస్ ఐ ఐ సి చైర్మన్ జి.బాలమల్లు గారిని తెరాస రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి మరియు ఆమనగల్ మండల వైస్ ఎంపీపీ జక్కు అనంత రెడ్డి, వారిని రెండవ సారి చైర్మన్ అయిన సంధర్భంగా మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది



## ఐలాపూర్ ముదిరాజ్ సంఘం వారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 10 : కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, జగిత్యాల జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు జన్మదిన సందర్భంగా ముదిరాజ్ సంఘం వారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే. జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జారిగింది.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పెద్దమనుషులు, ముదిరాజ్ సంఘం సభ్యులు,ముదిరాజ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.




## నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలు సీజ్

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 10 : కోరుట్ల మరియు మెట్ పల్లి(ఇంఛార్జి) డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి మరియు జగిత్యాల డిపో మేనేజర్ నర్సప్ప. జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి, ఆర్మూర్ మీదుగా అనధికారికంగా ఆర్టీసీ ఆదాయానికి గండికోడుతూ ప్రతి రోజూ పామూరు వరకు ప్రయాణికులను తీసుకు వెళ్లుచున్నదని ఆర్టీసీ అధికారులు ఫిర్యాదు చెయ్యడం జరిగింది.ఇట్టి పిర్యాదు మేరకు ఈరోజు కమ్మర్పల్లి గండి హనుమాన్ టెంపుల్ వద్ద జగిత్యాల రవాణా శాఖ అధికారులు రంజిత్, వెంకటరమణ, వంశీధర్, కలిసి హరికృష్ణ అనే ట్రావెల్స్ ను ఆర్మూర్ నుండి జగిత్యాలకు వెళ్ళుచుండగా అట్టి బస్ ను చెక్ చేసి టికెట్ ల తో కూడిన ప్రయాణికులు ఉండడం చూసి పట్టుకొని సీజ్ చేయడం జరిగిందని రవాణాశాఖ అధికారులు తెలపడం జరిగింది. అలాగే డిపో మేనేజర్ లు మాట్లాడుతూ ఇట్టి ట్రావెల్ బస్సు ప్రతిరోజు వెళ్తుందని మా దృష్టికి రావడం వలన మేము రవాణాశాఖ అధి కారులకు ఫిర్యాదు చేయడం జరిగింది.కావున దానితో వారు పట్టుకొని సీజ్ చేయడం జరిగిందని దీనివలన ఆర్టీసీకి ఆదాయం పెరుగుతుందని తెలుపుతూ.రవాణా శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు మరియు వారి సిబ్బంది ఆర్టీసీ అధికారులు మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా త్రీ లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామం లో శ్రీ శ్రీ శ్రీ త్రీ లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో వేలాదిగా పాల్గొన్న భక్తజనం ఘనంగా పూజలు నిర్వహించి త్రీ లింగేశ్వరుని కోరికలు తీర్చమని భక్తులు కోరుకొని తరించారు. ఆలయానికి వచ్చిన భక్తులు ఏర్పాట్లు చాలా బాగున్నాయని నిర్వాహకులని కొనియాడారు రెండవ రోజు కూడా దర్శనానికి పోటెత్తిన జనం. ఇతర జిల్లాల నుంచి దర్శనానికి విచ్చేసిన ప్రజాప్రతినిధులు భక్తులు స్వామివారి దర్శనం చేసుకున్నారు



## ఆలయ అభివృద్ధికి ఆర్థిక సహాయం అందజేయండి

### తాజ్పూర్ ఉప సర్పంచ్ ర్యాకల సంతోష

యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి మండలం గ్రామంలో శ్రీ త్రీ లింగేశ్వర స్వామి దర్శనానికి విచ్చేసిన ముఖ్య అతిథి పైళ్ళ వనిత శేఖర్ రెడ్డిని గ్రామ మహిళలని మహిళ ప్రతినిధులను ఆలయ పరిసరాలు చూపిస్తూ ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు తాజ్పూర్ ఉప సర్పంచ్ ఆర్ సంతోష



## కుల వృత్తులను గౌరవించి నాయి బ్రాహ్మణులను కాపాడాలి

### టిపిసిసి ప్రతినిధి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 10 : నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద గత నాలుగు రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న నాయి బ్రాహ్మణ సోదరులకు టిపిసిసి ప్రతినిధి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి సంఘీభావాన్ని తెలిపారు, ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ కులస్తుల న్యాయమైన డిమాండ్లకు కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి మద్దతు ప్రకటించారు, కులవృత్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందని, ఈ పోరాటం చేస్తున్న నాయి బ్రాహ్మణ సోదరులకు తమ సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు, అదే విధంగా ఈ విషయాన్నీ టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి,ఇతరులు ఎవరూ కుడా సెలూన్లు ఏర్పాటు చేయకుండా గవర్నమెంట్ ఆర్డర్ జీవో కొరకు వారితో ఒక ప్రత్యేక లేఖను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు ఇప్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్ గారు, ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్, నాయి బ్రాహ్మణ నాయకులు రేనయ్య నాయి పరమేష్ శ్రీనివాస్ యాదగిరి బాలేశ్వర్ నరసింహ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారం మల్లప్ప గుడి దగ్గర వాటర్ ట్యాంకు ప్రారంభం

## లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు వారి ఆధ్వర్యంలో



తలకొండపల్లి వార్త మిర్రర్ నవంబర్ 10 : తలకొండపల్లి మండల పరిధిలో చెన్నారం మల్లప్ప గుడి దగ్గర 5 లక్షల 50 వేల ఖర్చుతో 40 వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంకు ను కల్వకుర్తి ప్రశాంత్ నర్సింగ్ హోం వ్యవస్థాపకులు రాం రెడ్డి లయన్స్ ఐ హాస్పిటల్ ఛైర్మన్ డాక్టర్ వి.దామోదర్ రెడ్డి సమకూర్చిన నిధులతో నిర్మించారు. ఈ ట్యాంకు ను గురువారము రోజున ఫాస్ట్ మల్టిపుల్ ఛైర్మన్ సందడి నరేందర్ రెడ్డి మాజీ గవర్నర్ జి. చెన్న కిషన్ రెడ్డి తో కలసి డాక్టర్ వి. దామోదర్ రెడ్డి ప్రారంభించారు. వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో కార్తీక మాసం సందర్భంగా భక్తులకు దాహార్తిని తీర్చడానికి ట్యాంకు ను నిర్మించినట్లు డాక్టర్ వి.దామోదర్ రెడ్డి అన్నారు. దైవ సన్నిధిలోనే మానసిక ప్రశాంతత శాంతి మార్గం లభిస్తుందని మానవ సేవే మాధవ సేవ అని అన్నారు. చెన్నారం మల్లప్ప గుడి దగ్గర వాటర్ ట్యాంకు నిర్మించే అవకాశం తమకు లభించినందుకు తమ జన్మ ధన్యం అని దేవాలయ కమిటి సభ్యులకు, చైర్మన్ల కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరూ దైవ మార్గం అనుసరిస్తే ప్రపంచంలో శాంతి లభిస్తుంది అని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు లయన్స్ క్లబ్ సభ్యులందరినీ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవ స్థాన చైర్మన్ కౌసల్యామ్మ పాండురంగా రెడ్డి కమిటి అధ్యక్షులు పాండు శేఖర్ రెడ్డి పెంటా రెడ్డి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి దేవాలయ కమిటి సభ్యులు మల్లారెడ్డి శ్రీనివాస్ రెడ్డి నారాయణ రెడ్డి లయన్స్ క్లబ్ ఫాస్ట్ మల్టిపుల్ చైర్మన్ సందడి నరేందర్ రెడ్డి మాజీ గవర్నర్ చెన్న కిషన్ రెడ్డి రీజియన్ చైర్మన్ బావండ్ల వెంకటేష్ రీజియన్ సెక్రెటరీ వెంకట స్వామి జోన్ చైర్మన్ కే.రాంరెడ్డి క్లబ్ అధ్యక్షులు భైరి కర్ణకర్ రెడ్డి కార్యదర్శి కుడుముల భాస్కర్ రెడ్డి కోశాధికారి కర్నాటి కొండల్ రెడ్డి,క్లబ్ పి ఆర్వో పాషా జిల్లా చైర్మన్లు ఓంకారం చంద్ర శేఖర్ బండేల రామచంద్ర రెడ్డి లయన్స్ సభ్యులు పి. వెంకట్ రెడ్డి జూలూరి రమేష్ గుజ్జరి నర్సింహ, కటిక శ్రీనివాస్ రెడ్డి సంపత్ కుమార్, బిచ్య నాయక్ లక్ష్మ రెడ్డి వెంకటేశ్ జంగారెడ్డి, జనార్ధన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, డాక్టర్ కృష్ణ రాంరెడ్డి లక్ష్మి నారాయణ పాండు రెడ్డి సుధీర్ రెడ్డి, భక్తులు శ్రీనివాస్ రెడ్డి మల్లా రెడ్డి శేఖర్ రెడ్డి యుగెందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రధాని మోడీ పర్యటనను అడ్డుకుంటాం

## నవాబుపేట సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధ రత్నాకర్ రెడ్డి



చిట్యాల : వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న చిన్న రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తూ..గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని ఓర్వలేక కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్న ప్రధాని మోడీ పర్యటనను తెలంగాణ రాష్ట్రంలోని సర్పంచులమంతా ఏకమై అడ్డుకుంటామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని నవాబుపేట గ్రామ సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధ రత్నాకర్ రెడ్డి హెచ్చరించారు. పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని.. గ్రామాల అభివృద్ధితోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని గాంధీజీ కలలుగన్న భారతదేశాన్ని విద్వేషంతో మతాలను రెచ్చగొడుతూ అధికార కాంక్షతో పల్లెల్లో విషాన్ని చిమ్ముతున్నారని ఆమె మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలోని గ్రామపంచాయతీలకు రావాల్సిన ఎస్ ఎఫ్ సి నిధులను నిలిపివేశారని, బిజెపి ప్రభుత్వం ఏర్పడిన 7 సంవత్సరాల వరకు లేని ఆంక్షలు..నేడు అధికార గర్వంతో కొత్త కొత్త ఆంక్షలు విధిస్తూ..తెలంగాణ ప్రభుత్వంపై నెపం నెడుతూ.. గత ఆరు నెలలుగా ఫైనాన్స్ నిధులను కూడా విడుదల చేయకపోవడంతో.. సర్పంచులు అప్పుల పాలై.. చేసిన అభివృద్ధికి గాను.. నిధులు రాకపోవడంతో..చేసిన అప్పులు తీర్చలేక.. ఆత్మాభిమానాన్ని చంపుకోలేక చాలా మంది సర్పంచులు ఆత్మహత్యలకు పూనుకుంటున్నారని.. మరికొందరు సర్పంచులు కూలి పనులకు వలసలు వెళుతున్నారని, అసలు బిజెపికి తెలంగాణ గ్రామాలు బాగుపడటం ఇష్టం లేదని ఆమె ఆరోపించారు. ఏప్పటి నుంచో ఎరువులను ఉత్పత్తి చేస్తున్న రామగుండం ఫ్యాక్టరీని మళ్లీ జాతికి అంకితం చేస్తానంటూ ఫోటోలకు ఫోజులు ఇవ్వడానికి వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రంలోని గ్రామపంచాయతీలకు రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రంలోని సర్పంచులమంతా మూకుమ్మడిగా రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇప్పటికైనా మోడీ 14 ఫైనాన్స్ నిధులను, ఎస్ ఎఫ్ సి నిధులను వెంటనే విడుదల చేయకపోతే ఆయన పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు.

# శివయ్య ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

## ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



హుజూర్ నగర్ నవంబర్ 10 వార్త మిర్రర్ ప్రతినిధి : మేళ్లచెరువు మండల కేంద్రంలోని గురువారం శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం కొంకపాక కస్తూరి జ్ఞాపకార్థం కొంకపాక వెంకటేశ్వర శర్మ మరియు వారి కుమారుచే నిర్మించిన అన్నదాన సత్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ వెన్నోయల చరిత్ర కలిగిన శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానంలో గత పాలకులు ఎవరు కూడా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదు. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తూ అనతి కాలంలోనే శివాలయం రూపురేఖలు మారిపోయేలా చేసామని, పెద్దలు కొంకపాక వెంకటేశ్వర శర్మ , రాధాకృష్ణమూర్తి శివాలయం కొరకు ఎన్నో గొప్ప కార్యక్రమాలు చేశారని వాటిలో భాగంగానే వెంకటేశ్వర శర్మ వారి ధర్మపత్ని కస్తూరి జ్ఞాపకార్థం నిర్మించిన అన్నదాన సత్రం తో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా కార్యక్రమాలు జరుపుకోవచ్చని అన్నారు. ఇంత మంచి కార్యక్రమానికి ఆహ్వానించిన పెద్దలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.. ఈకార్యక్రమంలో సర్పంచ్ శంకర్ రెడ్డి ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు భక్తులు తదితరులు పాల్గొన్నారు



## ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు 70వ జన్మదినం పురస్కరించుకొని 25 మంది రక్తదానం

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 10 : కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు 70వ జన్మదినం పురస్కరించుకొని స్వర్ణకార, వ్యాపార, యువజన సంగం ఆధ్వర్యంలో రక్తదానం శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ శిబిరంలో సుమారు 25 మంది రక్తదానం చేయడం జరిగింది ఈ సందర్భంగా స్వర్ణకార,వ్యాపార, యువజన సంఘాల అధ్యక్షులు ఇందూరి ప్రసాద్, బెజ్జారపు శ్రీనివాస్(పెద్దోళ్ల), దురిశెట్టి కరుణాకర్ మరియు సంఘ సభ్యులు,కోరుట్ల సేవాదళ్ అధ్యక్షులు పుప్పాల నాగరాజు, ఉపాధ్యక్షులు వేగ్యారపు అభిషేక్, సంఘ సభ్యులు కనపర్తి.సత్యనారాయణ,వెగ్యరపు రాంప్రసాద్, లవన్, చక్రపాణి, హాజరు కాగా.రక్తదాతలు భాస్కర్ , పూర్ణచందర్, శ్రీకాంత్, SV శ్రీను, మారుతి శర్మ, శ్రీ పాల్, గజేందర్, అల్లెపు రాజు, శ్రీరాముల సాయి, ఆనంద్ మోహన్,స్వామి రక్తదాతలుగా వ్యవహరించారు. రక్తదాతలకు మణికంఠ శ్రీనివాస్ పళ్ళ రసాలు అందించడం జరిగింది.

## ఎల్లమ్మబండ డివిజన్ ను ఆదర్శవంత డివిజన్ గా తీర్చిదిద్దే విధంగా నిరంతరం కృషి చేస్తా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



ఎల్లమ్మబండ, వార్త మిర్రర్ నవంబర్ 10 : 124 ఎల్లమ్మబండ డివిజన్ రైతు బజార్ వద్ద మారెమ్మ నగర్లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ నాయకులతో కలిసి పరిశీలించడం జరిగింది,ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు క్యూరింగ్ విషయంలో జాగ్రత్తలు పాటించి, వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు మరియు కాంట్రాక్టర్ కు సూచించారు, డివిజన్ లో అభివృద్ధి పనులన్నీ తొంభై శాతం పూర్తయ్యాయి అని, మిగిలిన పది శాతం పనులను కూడా త్వరగా పూర్తిచేసి డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దే విధంగా నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, సాంబారెడ్డి, సుబ్బారెడ్డి, విజయలక్ష్మి, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

# దళితబంధు పథకాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలి

## ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



రంగారెడ్డి జిల్లా హస్తినాపురం వార్త మిర్రర్ నవంబర్ 10 : ఈ రోజు కొత్తపేట డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ కు చెందిన ఇటికల యాదగిరి దళితబంధు పథకం క్రింద సెంట్రింగ్ తీసుకోవడం జరిగింది. ఎంఎల్ఏ సుధీర్ రెడ్డి వారికి సెంట్రింగ్ సామగ్రి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో మిగతవారికి ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. తెలంగాణ దళితబంధు పథకం అనేది దళితుల సాధికారత కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన పథకం, అర్హులైన దళితులకు ఈ పథకంలో భాగంగా కుటుంబానికి 10 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేయబడుతుంది. తమ అభివృద్ధిని తామే నిర్వహించుకునే దిశగా చైతన్యమై,ఉత్పత్తిలో భాగస్వాములైన నాడే దళితుల సాధికారతకు నిజమైన అర్థం లభిస్తుందన్న ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం ఈ పథకానికి రూపకల్పన చేసింది.పరిశ్రమలను ఉపాధిని వ్యాపారాన్ని ఎంచుకుని దళిత సమాజం వ్యాపార వర్గంగా అభివృద్ధి చెందడంకోసం ఈ పథకం ఉపయోగపడుతుంది.ఒకే రకమైన యూనిట్లు నెలకొల్పడం వల్ల ఇబ్బందులు వస్తాయని అది దృష్టిలో ఉంచుకుని వివిధ రకాల యూనిట్లు నెలకొల్పే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు డిమాండ్ ను బట్టి యూనిట్లు ఏర్పాటుకు ప్రాధాన్యతను ఇవ్వాలని తెలిపారు. శాఖల వారిగా యూనిట్లు ఏర్పాటుకు ఉన్న అవకాశాలను బట్టి నివేదికలు ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఎస్సీలను వ్యాపారులుగా తయారు చేయుటలో బిజినెస్ కల్పించి ఆర్థికాభివృద్ధి సాధించడానికి అధికారులు ఆలోచన చేయాలని చెప్పారు. ఎంపిక చేసిన లబ్దిదారులకు 9 లక్షల 90 వేలు చెల్లించి, మిగిలిన 10 వేలకు ప్రభుత్వ వాటాగా 10 వేలు కలిపి దళిత రక్షణ నిధి ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.ఇట్టి కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి,డివిజన్ తెరాస పార్టీ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్ సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి వెంకటేష్ గౌడ్ ఆడాల రమేష్ దీప్ లాల్ చంద్రశేఖర్ రెడ్డి ఉదయ్ గౌడ్,విశ్వేశ్వర రావు వరుణ్ యాసిన్ లింగస్వామి నాగేష్ జలందర్ రాజేష్ ప్రదీప్ పవన్ విక్రమ్ నాగరాజు బాలు బాలాజీ చక్రవర్తి చాటేష్ తదితరులు పాల్గొన్నారు.



## సంతాప సభలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు బడుగుల

మిర్యాలగూడ వార్త మిర్రర్ : నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలం పెద్దదేవులపల్లి గ్రామంలో గురువారం పెద్దబోయిన రాములు యాదవ్ గారి 5వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభకు ముఖ్య అతిథిగా హాజరైన రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ గారు, DCMS చైర్మన్ వట్టె జానయ్య, అనుముల మం డల రైతుబంధు సమితి అధ్యక్షులు రావుల బిక్షం, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రం జిత్ యాదవ్, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండెబోయిన కోటేష్ యాదవ్, ఎంపీటీసీ ల ఫోరం జిల్లా అధ్యక్షులు రావుల రాంబాబు యాదవ్, స్థానిక ఎంపీటీసీ అంబటి రా ము, పిఎసియస్ వైస్ చైర్మన్ గుండెబోయిన వెంకన్న యాదవ్, మర్యాద సైదులు, బడుగుల శ్రీనివాస్, క్రాంతి కుమార్, కృష్ణయ్య కుటుంబ సభ్యులు పెద్దబోయిన జయమ్మ, కవిత, మమత, శ్వేత, అరవింద్ మరియు గ్రామ పెద్దలు ,మహిళలు యువకులు పాల్గొనడం జరిగింది.



## మృతుని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆర్థిక సహాయం

వార్త మిర్రర్ జడ్చర్ల : జడ్చర్ల మున్సిపాల్ పరిధి 27 వ వార్డు ఇందిరా నగర్ లో నరసింహ అనే వ్యక్తి అనారోగ్యం తో మరణించడం జరిగింది వారి కుటుంబ పరిస్థితులను తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు సందీప్ గౌడ్ మున్సిపల్ చైర్ పర్సన్ దొరేపల్లి లక్ష్మీ రవీందర్ సమాచారం ఇవ్వగా నువ్వంటేనే స్పందించి మరణించిన వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారం తో మరణించిన నరసింహులు కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ కౌన్సిలర్ లత, బీఆర్ఎస్ నాయకులు గుండు శ్రీశైలం,రంగా రెడ్డి, సాయి,తదితరులు పాల్గొన్నారు



## జీవనధార జనరిక్ మెడికల్ షాపును ప్రారంభించిన జడ్పిటిసి కళ్యాణి లక్ష్మణ్ నాయక్

వార్త మిర్రర్ జడ్చర్ల : బాలనగర్ మండల కేంద్రంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఏర్పాటుచేసిన మెడికల్ షాపును ప్రారంభించిన జడ్పిటిసి కళ్యాణ లక్ష్మి నాయక్. అనంతరం జెడ్పిటిసి కళ్యాణ లక్ష్మి నాయక్ మాట్లాడుతూ మామూలు మెడికల్ షాపులలో దొరికే మందులకంటే చాలా తక్కువ ధరకు జనారిక్ మందుల షాపులలో మందులు దొరుకుతాయి కాబట్టి తక్కువ ధరకు మందులు కొని ఖర్చులు తగ్గించుకోవచ్చని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ వెంకట్ చారి మాచారం సర్పంచ్ రమేష్, బాల్నగర్ మండల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## చింతల్ డివిజన్ టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఓరుగంటి అఖిల్ సాయి గౌడ్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో బిజెపిలో చేరిక

చింతల్, వార్త మిర్రర్ నవంబర్ 10 : బీజేపీలో చేరిన చింతల్ డివిజన్ టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, స్థానిక ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు ఓరుగంటి అఖిల్ సాయి గౌడ్ తో పాటు బీజేపీ లో చేరిన దాదాపు వంద మంది తెరాస కార్యకర్తలను కాషాయ ఖండువా కప్పి పార్టీలోకి స్వాగతించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అనంతరం మాట్లాడుతూ రాబోయే రోజుల్లో టీఆర్ఎస్ ఖాళీ అవడం ఖాయమని, ఏంతో మంది నాయకులు బీజేపీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని శ్రీశైలం గౌడ్ అన్నారు, ఈ కార్యక్రమంలో చింతల్ డివిజన్ నాయకులు యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఓపెన్ జిమ్ మరియు పార్క్‌ను ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి

అపురూప కాలనీ, వార్త మిర్రర్ నవంబర్ 10 : గురువారం అపురూప కాలనీ కార్పొరేటర్ సహకారంతో ఓపెన్ జిమ్ మరియు పార్క్ ను ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, ఈ సందర్భంగా మాజీకార్పొరేటర్ మాట్లాడుతూ అందరికీ ఆరోగ్యంపట్ల శ్రద్ధవహించాలని, ప్రతిరోజు ఒక గంటపాటు తప్పకుండా వ్యాయామం చేయాలని అన్నారు, ప్రభుత్వం కూడా అందరికీ అందుబాటులో ఉండేలా వ్యాయామ పరికరాలను ఉచితంగా అందిస్తున్నదాని మన డివిజన్ లో సుభాష్ నగర్ , ఎస్సార్ నాయక్ నగర్ తదితర బస్తీల్లో ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేశామని అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, కాలనీ కమిటీ సభ్యులు, గణేష్,తిప్ప రెడ్డి, రమణ, మస్తాన్ రెడ్డి, దయాకర్ రెడ్డి, తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న నేరళ్ళ పల్లి గ్రామానికి చెందిన కార్యకర్తలు

### ప్రభుత్వం చేసే అభివృద్ధికి ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీలో చేరికలు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

వార్త మిర్రర్ జడ్చర్ల : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల కార్యకర్తలు టీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని మాజీ మంత్రి జడ్చర్ల శాసన సభ్యులు చర్లకోలా లక్ష్మా రెడ్డి అన్నారు. హైదరాబాద్ లోని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి నివాసంలో బాలానగర్ మండల కో ఆప్షన్ మెంబెర్ జమీర్ పాషా ఆధ్వర్యంలో బాలానగర్ మండలం నేరళ్ళ పల్లి గ్రామానికి చెందిన నాయకులు బిఎస్పి నుంచి రేవల్లి కృష్ణ, రేవల్లి అశోక్,నేరేళ్లపల్లి కాంగ్రెస్ నుంచి రేవల్లి నరసింహులు రేవల్లి లింగం, దేపల్లి వెంకటయ్య కావలి యాదయ్య,కొత్త కృష్ణయ్య ఆంజనేయులు, పైలి శివకుమార్,రేవల్లి చెన్నయ్య,రేవల్లి శివకుమార్,వనం కురుమయ్య,రేవల్లి యాదయ్య,రేవల్లి చెన్నయ్య, రేవల్లి శివయ్య ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు.టీఆర్ఎస్ లో చేరిన నాయకులను కార్యకర్తలకు గులాబీ కండువాలను కప్పి లక్ష్మా రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి టిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు. రైతులకు నిరంతరం కరెంట్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో నేరళ్ళ పల్లి మాజీ ఉప సర్పంచ్ జగత్ ప్రకాష్, వార్డు సభ్యులు రేవల్లి బాలకిషన్,కొత్త కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్యంపై శ్రద్ధ చూపని కార్యదర్శి

### డ్రైనేజీ దుర్వాసనతో ఇబ్బందికి గురవుతున్న ప్రజలు

### రికార్డులకే పరిమితమైన ప్రభుత్వ పథకాలు

### కార్యదర్శిని సస్పెండ్ చేయాలని ప్రజల డిమాండ్

రేగొండ : వార్త మిర్రర్ : మండలంలో నూతనంగా ఏర్పాటైన గ్రామపంచాయతీలలో ఒకటైన దుంపిల్లపల్లె గ్రామం అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా మారింది. కొత్త గ్రామపంచాయతీ ఏర్పాటు అనంతరం తమ కష్టాలు తీరుతాయని భావించిన ప్రజలకు తీరని కష్టాలు ఎదురవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంపై అధికారులతో పాటు కార్యదర్శి చిన్నచూపు చూస్తుంన్నడని గ్రామంలో పారిశుద్ధ్యంపై నిర్లక్షం వ్యవహరిస్తున్నడని దాంతో గ్రామంలో ఎక్కడ చూసినా సైడ్ డ్రైనేజీ లు చెత్తతో నిండి దోమలకు నిలయంగా మారాయని,గ్రామంలో వీధి దీపాల ఏర్పాటు లేక గ్రామం అంధకారం అయ్యిందని మండిపడుతున్నారు. డ్రైనేజీ పూర్తిగా తీయకుండా వదిలేయడంతో గ్రామం నిండా దుర్వాసన వెదజల్లుతుందని తమ ఇంట్లో ఉన్నప్పటికీ వాసనను తట్టుకోలేకపోతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలలు గడిచినా కూడా గ్రామంలో బ్లీచింగ్ చల్లించడం లేదని అందువల్ల దోమల వికృం ఎక్కువైందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ పథకాలను అమలు చేయకుండా రికార్డులకే పరిమితం చేస్తూ తన ఇష్టానుసారంగా విధులకు హాజరవుతున్న కార్యదర్శిని వెంటనే సస్పెండ్ చేయాలని గ్రామంలో



యువకులు విమర్శలు కురిపిస్తున్నారు.ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామంలో పారిశ్యుద్ధ పనులను చేపట్టి ప్రజలు రోగాల బారిన పడకుండా ఉండేందుకు పై అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి స్థానికంగా ఉండకుండా ఎక్కడినుంచి విధులకు అప్పుడప్పుడు రావడంతో ప్రజలకు చిన్న చిన్న కాగితాలపై అవసరం ఉన్న ఆయన రాకుండా ఇష్టరాజ్యంగా వ్యవహరించడంతో గ్రామా ప్రజలు, విధులకు హాజరు కాని వారిపై వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను కోరితున్నారు.ఏలాంటి వారిశుధ్య కార్యక్రమాలకు కార్యదర్శి మొగ్గు చూపకపోవడంతో గ్రామపంచాయతీ సిబ్బంది కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న దృష్ట్యా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలుకోరారు.ఈ విషయంపై సర్పంచిని వివరణ కోరగా సర్పంచ్ మెరుగు విజయకుమార్ మాట్లాడుతూ కార్యదర్శిని విది నిర్లక్ష్యం పట్ల తాను కూడా మందలించానని అయినా కూడా ఆయనలో ఎలాంటి మార్పు రాకపోవడం విచారకరమని ఆయన అన్నారు.

### ఇల్లు కాలిన నిరుపేద కుటుంబానికి ఎమ్మెల్యే కేపి వివేకానంద్ భరోసా

**మానవతాదృక్పథంతో తక్షణమే స్పందించి లక్షా ఇరవై వేల ఆర్థిక సహాయం అందజేత**

జగద్గిరిగుట్ట, వార్త మిర్రర్ నవంబర్ 10 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట 126 డివిజన్ పరిధిలోని దేవమ్మ బస్తీలో నివాసం ఉంటున్న బద్దిని అనసూయ మంగళవారం తన ఇంట్లో దీపం వెలిగిస్తుండగా ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించాయి, ఈ ఘటనలో అనసూయ ఇల్లు 80 శాతం దగ్ధం కావడంతో పాటు 10 ఏళ్ల చిన్నారికి గాయాలయ్యాయి, ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేపి వివేకానంద్ గురువారం వెంటనే అక్కడికి వెళ్లి ఘటన వివరాలు తెలుసుకున్నారు తక్షణమే మానవతాదృక్పథంతో స్పందించి లక్షా 20 వేలు ఆర్థిక సహాయం అందజేసి అండగా ఉంటామని భరోసానిచ్చారు, ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మరియు బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఓపెన్ పాయింట్స్ శానిటేషన్ మీద ఎక్కువ దృష్టి పెట్టాలి

### కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా హస్తినాపురం వార్త మిర్రర్ నవంబర్ 10 : ఈరోజు ఉదయం చంపాపేట్ డివిజన్ పరిధిలో పవన్ పూరి కాలనీ అంజిరెడ్డి నగర్ కాలనీ సాయిరాం నగర్ కాలనీ శిఖర ఎంక్లేవ్ నందు శానిటేషన్ మరియు రామ్ కి అధికారులతో పర్యటించి ఈ సందర్భంగా వంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ లో శానిటేషన్ మీద ఎక్కువ ద్రుష్టి పెట్టాలి అని ఓపెన్ పాయింట్స్ లో ఉన్న చెత్త ను క్లియర్ చేయాలనీ చెత్తతో పాటు ఉన్న మట్టి కూడా ఎప్పటికప్పుడు తీయాలని అలాగే ఓపెన్ పాయింట్స్ వద్ద చెత్త వేయకుండా ఉండేలా బోర్డ్స్ ,పెయింటింగ్స్ ఏర్పాటు చేయాలని చెప్పటం జరిగింది. ఎటువంటి సమస్య అయినా సంబంధిత అధికారులతో తక్షణమే మాట్లాడి పరిష్కారం చూపుతామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పవన్ పూరి కాలనీ అధ్యక్షులు మేకల నరసింహారెడ్డి చంద్ర రెడ్డి సత్యనారాయణ రెడ్డి కృష్ణారెడ్డి సాయిరాం నగర్ కాలనీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,ముకుంద రెడ్డి సృజన్ రెడ్డి అంజిరెడ్డి నగర్ కాలనీ అధ్యక్షులు రఘుపతి రెడ్డి,రాజిరెడ్డి మోహన్ రెడ్డి, బిజెపి చంపపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి మరియు శానిటేషన్



ఇన్స్పెక్టర్ గణేష్ జవాన్ నరసింహ ఎస్.ఎఫ్.ఏ నరసింహ రామ్ కి సర్కిల్ ఇంచార్జ్ నరేష్ సూపర్వైజర్ క్రాంతి కాలనీవాసులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గింజనూ కొంటాం

### రాష్ట్రంలో పెరిగిన పంట దిగుబడులు.. సాగునీటి పథకం వల్లే అద్భుత ఫలితాలు

### రైతులకు అండగా ప్రభుత్వం.. దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



దేవరకొండ నవంబర్ 10 వార్త మిర్రర్ : కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు,టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు.గురువారం దేవరకొండ మండలం కొండబిమనపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన సంస్కరణలు, పథకాల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం పండుగలా మారిందన్నారు.సాగు నీటిపై సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ కనబర్చడంతో రాష్ట్రంలో పంట దిగుబడి పెరిగింది అని ఆయన అన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అభివర్ణించారు. అన్నదాతలు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, తాలు, మట్టి లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రైతులకు అండగా ప్రభుత్వం ఉంటుంది అని ఆయన అన్నారు. ప్రభుత్వం క్వింటాల్ కు గ్రేడ్ -ఏ ధాన్యానికి రూ.2060, సాధారణ ధాన్యానికి రూ.2040 మద్దతు ధర చెల్లిస్తోందన్నారు. ఈ విషయమై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశామని చెప్పారు.రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ల సాయంతో కప్పి భద్రపర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శిరందాసు లక్ష్మమ్మకృష్ణయ్య,జడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్ గౌడ్,పీఏసీఏస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి,రైతు సంఘం అధ్యక్షులు మునికుంట్ల వెంకట్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నేనావత్ శ్రీను,టిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,కడారి తిరపతయ్య, బోడ్డుపల్లి కృష్ణ,వాడిత్య బాలు,ఎర్ర విజయ్,యాదయ్య,గుండాల వెంకట్,గిరి,తదితరులు పాల్గొన్నారు..

## విద్య రంగాన్ని పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

పరకాల : వార్త మిర్రర్ : శాయంపేట, ఆత్మకూర్, దామెర మండలాల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్యాణ్ పర్యటించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ. ఆత్మకూర్ హైస్కూల్లో విద్యార్థులకు అన్నం తిన్న తర్వాత త్రాగడానికి నీళ్లు లేని పరిస్థితి ఉంది అన్నారు విద్యార్థులు టాయిలెట్స్ బాత్రూమ్స్ మినరల్ వాటర్ ట్యాంక్ రిపేర్ లో ఉంది అన్నారు. అదేవిధంగా ఆత్మకూర్ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో మాట్లాడారు విద్యార్థులు మధ్యాహ్నం భోజనం లేక బయట ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు తింటున్నారు దీనివల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలన్నారు. శాయంపేట మండలం పెద్ద కొడపాక గ్రామంలో ప్రైమర్ స్కూల్లో కరెంటు లేని పరిస్థితి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగా సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో



ఉద్యమాలు చేపడతాం ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఆత్మకూరు ఇన్చార్జి బొచ్చు నిఖిల్, శాయంపేట ఇన్చార్జి శివ, దామెర ఇన్చార్జి తరుణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు సిద్దు, విద్యార్థులు పాల్గొన్నారు.



## జిల్లా అదనపు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కోరుట్ల మున్సిపల్ కమిషనర్

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 10 : జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ ( లోకల్ బాడీస్ ) గా భాద్యతలు స్వీకరించిన మంద మకరంద్ ఐఏఎస్ ను గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించిన కోరుట్ల మున్సిపల్ కమిషనర్ ఎం డి అయాజ్ శుభాకాంక్షలు తెలిపారు.

## మునుగోడు ఎమ్మెల్యేను, తుంగతుర్తి ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించిన టిఆర్ఎస్ నేత పొట్ట జనార్ధన్ గౌడ్



రంగారెడ్డి వార్త మిర్రర్ : నూతనంగా ఎన్నికైన మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అసెంబ్లీ ప్రాంగణంలో కలిసి శాలువాతో సత్కరించినట్లు టిఆర్ఎస్ నారాయణపూర్ మండల ప్రచార కార్యదర్శి పొట్ట జనార్దన్ గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషిచేసి ఎన్నికల సమయంలో మునుగోడు నియోజకవర్గంలోని గుడిమల్కాపురం గ్రామానికి ఇన్చార్జిగా వ్యవహరించిన తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ను కూడా అసెంబ్లీ ప్రాంగణంలో కలిసి శాలువాతో సత్కరించినట్టు జనార్ధన్ తెలియజేశారు




## అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు 70 జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 10 : మెట్‌పల్లి పట్టణంలో ఈరోజు కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు 70 జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరగాయి. మెట్‌పల్లి పట్టణంలో పండగ వాతవరణం నేలకొంది. 70 కేజీ ల కేకు ను బంధువులు అభిమానులు మద్య కట్ చేసిన అనంతరం వారి కుమారుడు డా.సంజయ్ కుమార్ తండ్రికి కేకు తినిపించి ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల ప్రజలు ప్రతినిదులు నాయకులు పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో వచ్చి వాళ్ళ వాళ్ళ అభిమానాన్ని చాటారు.



## ఆపద ఎక్కడ ఉంటే అక్కడ ఐక్యత ఫౌండేషన్

### చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామంలో కొప్పు పెద్దరామయ్య మరణించాడు అన్న విషయము సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఐక్యత ఫౌండేషన్ వాలంటీర్ ద్వారా తెలుసుకొని తను అందుబాటులో లేకపోవడం వల్ల తమ వాలంటీర్ల ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు ఇందులో పాల్గొన్నవారు రమేష్ ,మల్లయ్య, యాదయ్య గ్రామ సభ్యులు వార్డు మెంబర్ సభ్యులు కొప్పు మల్లయ్య ఎండి తాహెర్ కొప్పు శ్రీనివాసులు కృష్ణయ్య వెంకటయ్య నాగేష్ లు పాల్గొన్నారు




## జాతీయ ఉపన్యాస పోటీలకు ఎంపికైన కొర్ర రాంసింగ్ నాయక్

దేవరకొండ నవంబర్ 10 వార్త మిర్రర్ :: యూవజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యంగ్ ఇండియా కే బోల్ (యువ భారత్ కోసం గళం విప్పు) అనే కార్యక్రమం చేపట్టింది ఇందులో భాగంగా నిన్న రాత్రి జరిగిన రాష్ట్ర స్థాయి ఉపన్యాస పోటీలలో దేవరకొండ మండలం మైనంపల్లి కొర్రతాండ కు చెందిన కొర్ర రాంసింగ్ నాయక్ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు ఢిల్లీలో ఈనెల 12 నుంచి 14 వరకు జరిగే జాతీయ స్థాయిలో జరిగే తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించి పాల్గొననున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు ఢిల్లీకి రాంసింగ్ నాయక్ బయలుదేరారు.

# అభాగ్యులకు అండగా.. ఆర్థిక భరోసాగా సీఎం సహాయనిధి

### ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్ నగర్ నవంబర్ 10 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ నియోజవర్గం లో గురువారం ఎమ్మెల్యే క్యాంప కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా సీఎం సహాయ నిధి నుంచి మంజూరు అయిన రూ.16 లక్షల 19 వేల రూపాయల విలువగల చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేయడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు.సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వెలుగులు నింపుతుంది అన్ని అన్నారు.ఆపదలో సీఎం సహాయ నీది ఆపద్భందువునిగ అదుకుంటుంది అని ఆయన తెలిపారు మానవతా దృక్పథంతో సీఎం కేసీఆర్ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్దిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారని అన్నారు వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎనో కుటుంబాలకు ఈఫండ్ ఆసరాగా నిలుస్తుంది,బాధితులు అవసరమైన సమయంలలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినిమ్మెగపర్చుకొవాలి అనిఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసిలు ఎంపీపీలు ఎంపీటీసీలు సర్పంచులు ప్రజా ప్రతినిధులు,టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు



# మాక్సివిజన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



దేవరకొండ నవంబర్ 10 వార్త మిర్రర్ :దేవరకొండ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ సేవాసదనం లో 12.11.2022 శనివారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 వరకు మాక్సివిజన్%d% మహాలక్ష్మి కంటి వైద్యశాల వనస్థలిపురం వారి చే ప్రభుత్వ పెన్షన్దారులకు, ప్రభుత్వ ఉద్యోగులకు, ఈ హెచ్ ఎస్ కార్డు కలిగివున్న వారికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఆపరేషన్ అవసరం కలిగిన వారిని వారి వెంట తీసుకవెల్లి ఆపరేషన్ చేసి తిరిగి దేవరకొండ చేరుస్తారు. భోజనం, వసతి వారే కల్పిస్తారు అని గురువారం నాడు జరిగిన సమావేశంలో అధ్యక్ష, కార్యదర్శి తాడిశెట్టి నరసింహ,అంకం చంద్రమౌళి తెలియజేశారు. ఈ క్యాంపుకు హాజరు కావాలని అనుకునే వారు తమ హెల్త్ కార్డు వెంట తీసుకొని రావాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా సంఘం కార్యదర్శిగా 2022-2025 సంవత్సరానికి ఎన్నిక అయిన కంచర్ల నారాయణ రెడ్డికి శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పంగునూరు లింగయ్య,జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, క్యాంప్ ఇంచార్జి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, ఆకులపల్లి ఐజాక్, సహ అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు వనం బుచ్చయ్య అంకూరి సుగుణయ్య, పాలుగోన్నారు.

# క్రీడాకారులకు అండగా ఉంటా

### టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ నవంబర్ 10 వార్త మిర్రర్ : క్రీడాకారులకు అండగా ఉంటా అని టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం దేవరకొండ మండలం కొండబిమనపల్లి గ్రామంలో క్రీడా గ్రౌండ్ ను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ....ఓపెన్ జిమ్ పరికరాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సూచించారు. మార్కెట్ చైర్మన్ శిరందాసు లక్ష్మమ్మ కృష్ణయ్య,జడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్ గౌడ్, పి ఎ సి ఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి,రైతు సంఘం అధ్యక్షులు మునికుంట్ల వెంకట్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నేనావత్ శ్రీను,టిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,కడారి తిరపతయ్య, బోడ్డుపల్లి కృష్ణ, నేనావత్ కళ్యాణ్ నాయక్,వాడిత్య బాలు,ఎర్ర విజయ్,గుండాల వెంకట్,గిరి పాల్గొన్నారు.



# మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



### జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎం హనుమంతరావు

నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్ 10/11 : తెలకపల్లి మత్స్యకారుల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేసిందని నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు అన్నారు గురువారం మండల కేంద్రంలోని పెద్ద చెరువులో ప్రభుత్వం సరఫరా చేసిన 95 వేల చేప పిల్లలను వదిలారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో కుల వృత్తుల అభివృద్ధికి ఉపాధి సదుపాయాలను పెంపొందించడానికి ఎన్నో రకాల సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తుందని వాటిని సద్వినియం చేసుకొని మత్స్యకారులు అభివృద్ధి చెందాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ హనుమంతరావుతోపాటు గ్రామ సర్పంచ్ సురేఖ ఉప సర్పంచ్ కృష్ణయ్య ఎంపీటీసీ ఆర్ రమేష్ తెలకపల్లి మత్స్యకారుల కమిటీ సభ్యులు సత్యం మరియు తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకాలు దేశానికే ఆదర్శం

### ఇంటింటికి వెళ్లి కళ్యాణాలక్ష్మి/షాది ముబారక్ చెక్ ల పంపిణీ

### కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు దేశానికే ఆదర్శం

### హుజూర్ నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి



హుజూర్ నగర్ నవంబర్ 10 వార్త మిర్రర్ ప్రతినిధి : గురువారం హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని టౌన్ హాల్ నందు హుజూర్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు మంజూరైన మూడు కోట్ల 26 లక్షల 37 వేల 816 రూపాయలు విలువ గల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా ప్రభుత్వమే చెక్కు లను అందజేస్తుదన్నారు. ఆడపిల్ల పుడితే అరిష్టంగా భావించిన కుటుంబాలు నేడు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఆడపిల్ల ఐశ్వర్య లక్ష్మి గా . తల్లి గర్భం నుండి మొదలు కొని ఆడ పిల్ల మెట్టినింటికి వెళ్లి పిల్లాపాపలతో కలకాలం ఉండే వరకు ప్రభుత్వం తోడుగా ఉంటుందన్నారు. మాతాశిశు రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ ముఖ్య లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శిగా మారారని అన్నారు. పేదల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, దీనిలో భాగంగా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని అన్నారు. సీఎం కేసీఆర్ పేదింటి ఆడబిడ్డలకు సొంత మేనమామగా, అన్నగా ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిళ్ల భారాన్ని తగ్గిస్తున్నారని ఆయన అన్నారు. ఆడబిడ్డ వివాహానికి ఆర్థికంగా ఆదుకొని ప్రభుత్వం అండగా నిలుస్తున్నదని అన్నారు. ప్రతీ పేదింటి ఆడబిడ్డకు పెళ్లికానుకగా 1,00,116 /- ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ సర్కార్ అని చెప్పారు. కేసీఆర్ ప్రవేశ పెట్టిన ఇలాంటి పథకాలు గతంలో ఏ ప్రభుత్వాలు కూడా అమలు చేయలేదని...కేవలం టీఆర్ఎస్ సర్కార్ మాత్రమే అమలు చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ ఆస్పతుల్లో ప్రసవం, కేసీఆర్ కిట్ మొదలుకొని ఆడపిల్ల పెండ్లి చేసేవరకు ఇంట్లో పెద్దన్నగా ఎంతో మంది పేద కుటుంబాలకు అండగా కేసీఆర్ నిలిచారని అన్నారు. కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ పథకాలు అమల్లోకి వచ్చిన తర్వాత బాల్య వివాహాల సంఖ్య పూర్తిగా తగ్గిపోయిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏడు మండలాలు జడ్పీటీసీలు ఎంపీపీలు ఎంపీటీసీలు సర్పంచులు ప్రజా ప్రతినిధులు, అధికారులు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు

### సేవా భవంతో ముందు ఐక్యత ఫౌండేషన్

## చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

తల్లకొండ పల్లి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 10 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామంలో కొప్పు పెద్దరామయ్య మరణించాడు విషయము సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఐక్యత ఫౌండేషన్ వాలంటీర్ ద్వారా తెలుసుకొని తను అందుబాటులో లేకపోవడం వల్ల తమ వాలంటీర్ల ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు ఇందులో పాల్గొన్నవారు రమేష్ ,మల్లయ్య, యాదయ్య గ్రామ సభ్యులు వార్డు మెంబర్ సభ్యులు కొప్పు మల్లయ్య ఎండి తాహెర్ ,కొప్పు శ్రీనివాసులు కృష్ణయ్య, వెంకటయ్య, నాగేష్ లు పాల్గొన్నారు



# కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

## జడ్పిటిసి ఉప్పల వెంకటేష్

కడ్తాల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 10 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాల హాస్టల్ బాలికలకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుండి ఉచిత క్రీడా దుస్తులు పంపిణీ చేసిన తలకొండపల్లి జడ్పిటిసి వెంకటేష్ విద్యార్థులు సమస్యలు తెలుపడంతో వారికి గణితం టీచర్ లేకపోవడంతో ట్రస్ట్ నుండి ఏర్పాటు చేస్తానని ఎస్ హెచ్ ఓ అనిత మేడం కి చెప్పడం జరిగింది గణిత టీచర్ కి తన ట్రస్ట్ ద్వారా నెలకు జీతం ఇస్తానన్ని పాఠశాల విద్యార్థులకు వెంకటేష్ హామీ ఇవ్వడం జరిగింది ఉప్పల వెంకటేష్ కి విద్యార్థుల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు 6 నుండి 10వ తరగతి విద్యార్థుల కు 190 మంది బాలికలకు క్రీడా దుస్తులను పంపిణి చేయడం జరిగింది అనంతరం జడ్పిటిసి వెంకటేష్ మాట్లాడుతూ కష్టపడి చదివి కన్న తల్లిదండ్రులకు, మీరు పుట్టిన ఈ గడ్డకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని,మీ గమ్యం మీ చూపు, మీ ఆశయం, ఆలోచన చదవాలనే కోరిక కసి పట్టుదలతో ఉంటే ఈ మానవ ప్రపంచంలో సాధించలేనిది ఏమీ లేదని చదివే అన్నిటికీ ముఖ్యమని చదువు లేనిది ఈ సమాజంలో మనం ఏమి సాధించలేమని తలకొండపల్లి జెడ్పిటిసి వెంకటేష్ భావోద్వేగంతో ప్రసంగించారు ఈ కార్యక్రమంలో తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, తలకొండపల్లి సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు గోపాల్ నాయక్,కల్చరల్ అకాడమీ పౌండర్ దాస్ రావిచెడు మాజీ ఎంపిటిసి రంగయ్య, డాక్టర్శ్రీను, రవి, రామచంద్రయ్య, మహేష్, నరేష్.గౌడ్, సాయి, రమేష్, శేఖర్, తిరుపతి, కృష్ణ,కిరణ్, తదితరులు పాల్గొన్నారు



# మల్లోకసారి గొల్ల కురుమలను మోసం చేసిన సీఎం కెసిఆర్

## ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య



యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఎలక్షన్స్ ముందు గొర్ల పంపిణీ కాకుండా నగదు బదిలీ చేస్తా అని చెప్పి ఇప్పుడు మునుగోడు ఎలక్షన్ లో గెలిచిన తర్వాత నగదు బదిలీ కాదు గొర్ల పంపిణీ చేస్తానని చెప్పడం ఎంతవరకు సమంజసమని బీర్ల అయిలయ్య ప్రశ్నించారు. మునుగోడు ఎలక్షన్స్ లో మరోసారి గొల్ల కురుమలను మోసం చేశారని తెలిపారు.కేసీఆర్ ని నిజాయితీ ఏంటో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గొల్ల కురుమలు చూస్తున్నారని అన్నారు. మునుగోడు లో గొల్ల కురుమలు కట్టిన డిడిలకు 4730 మంది సభ్యులకు ఒక లక్ష,58,000 నగదు వేసి నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చిన సీఎం కేసీఆర్ ఎలక్షన్స్ అయిపోయిన తర్వాత ఆ హామీని నిర్వీర్యం చేసి ఇప్పుడు గొర్రెల పంపిణీ చేయడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. గోర్లు పంపిణీ చేస్తే లబ్ధి చేరలేదని కమిషన్లు ఎక్కువగా పోయాయని చెప్పి మాట్లాడిన సీఎం కేసీఆర్ మళ్ళీ గొల్ల కురుమలకు గొర్రెలు ఎలా పంపిణీ చేస్తారని ప్రశ్నిం చారు. మునుగోడులో 20,000 మంది లబ్ధిదారులు మాకు లబ్ధి చేకూరాతుందని ఉద్దేశంతో మీకు ఓటు వేస్తే మీరు గెలిచిన తర్వాత ఇప్పుడు వారికి మోసం చేసి ఓడ ఎక్కేముందు ఓ మల్లన్న అని ఓడ ఎక్కినక బోడ మల్లన్న అనే మాదిరిగా కేసీఆర్ చేసారని అన్నారు. మునుగోడు లో సీపీఐ సిపిఎం గొల్ల కురుమలతో గెలిచి గద్దనెక్కిన కేసిఆర్ మునుగోడు లో ఉన్న గొల్ల కురుమలకు నగదు బదిలీ చేయాలని బీర్ల అయిలయ్య డిమాండ్ చేశారు.

# పూసల సంఘానికి 2,00,000, రూపాయల చెక్ అందజేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, సభ్యులు చంద్రశేఖర్, రమేష్ నాయక్

అమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 10 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ పట్టణంలో పూసల సంఘం సభ్యుల కోరిక మేరకు గత నెలలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం మూడు లక్షల రూపాయల హామీ ఇవ్వడం జరిగింది ఇచ్చిన మాట ప్రకారం రెండు విడతలుగా రెండు లక్షల రూపాయలు కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. మానవతా హృదయంతో వారు సమకూర్చిన విరాళంతో ఈరోజు స్లాబ్ నిర్మాణాన్ని వేయడం జరుగుతుందని పూసల సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా అడిగిన వెంటనే కాదనకుండా మా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకరించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి మా పూసల సంఘం కులస్తులందరం ఎల్లవేళలా ఆయనకు రుణపడి ఉంటామని తెలుపుతూ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూసల సంఘం నాయకులు వెంకటేష్ పరమేష్ భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు గన్నోజు సత్యం, రచ్చ శ్రీరాములు, చంద్రశేఖర్ శ్రీనివాసరెడ్డి, ఆప్కారి వెంకటేష్ జంతుక రాజు, కొండల్, రమేష్ ,జగన్, మల్లయ్య తిరుపతి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు





# ప్రమాదంలో గాయపడ్డ బాధితునీ పరామర్శించి ఆర్థిక సాయం అందించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

## సభ్యులు రమేష్ నాయక్ కొండల్

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 10 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలోని చౌదర్ పలి గ్రామానికి చెందిన కల్వకోల్ రమేష్ కుమారుడు ప్రమాదవశాత్తు గాయపడి తలకు తీవ్రమైన గాయం తో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి 5000 రూపాయలను సమకూర్చి ఆయన తరుపున గురువారం ఫౌండేషన్ సభ్యులు మల్లయ్య, కొండల్, జగన్ బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు.అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 10 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం తోటపల్లి గ్రామానికి చెందిన బుడమ జంగయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి జంగయ్య కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం ఐక్యత ఫౌండేషన్ ద్వారా చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మృతుని కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో తోటపల్లి గ్రామస్తులు మట్ట.శ్రీను,ఇబ్రహీం,వెంకటేష్,ఏజస్,విష్ణుపర్వతాలు,బందిగయ్య, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి రాజు,గణేష్,హసన్ ,షఫీ బాబా, శేఖర్,శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు





# విద్యార్థుల అభ్యాసన స్థాయి పరిశీలన : ఎంఈఓ చంద్రుడు నాయక్

నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి వార్త మిర్రర్ 10/11 : తెలకపల్లి మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలోని కేంద్ర ప్రాథమిక పాఠశాల లో ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల విద్యాధికారి ఎస్ చంద్రుడు నాయక్ విద్యార్థుల అభ్యసన స్థాయిని పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు తరగతి స్థాయినిబట్టి విద్యార్థుల మనసు ఏరిగి బోధన చేయాలని చేయాలని సూచించారు అనంతరం సమ్మేటివ్ పరీక్ష వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిచ్చ నాయక్ పడసాలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



# శ్రీకాశీ విశ్వనాథ్ ఆలయంలో ఎమ్మెల్యే మైనంపల్లి ప్రత్యేక పూజలు

వార్త మిర్రర్, మల్కాజ్గిరి : కార్తీక మాసం సందర్భంగా మల్కాజ్గిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ నేరేడ్మెట్ లో శ్రీ కాశీ విశ్వనాథ్ దేవాలయంలో గురువారం మల్కాజ్గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింత నతో ప్రజలలో భక్తి భావం పెంపొందుతుందని తెలిపారు. కార్తీక మాసంలో ప్రజలు ఉపవాస దీక్షలు చేస్తూ తమ ఇష్టదైవాన్ని ప్రత్యేక పూజలతో కొలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బద్దమ్ పరశురాం రెడ్డి,పిట్ల శ్రీనివాస్,గుండా నిరంజన్, సతీష్ కుమార్,సూరి,బాలకృష్ణ గుప్త,సంతోష్ రాందాస్, ఆలయ కమిటీ నిర్వాహకులు చైర్మన్ బియం వెంకట్రావు,వైస్ చైర్మన్ జిఎం రమేష్, అధ్యక్షుడు ఏ ఎస్ లక్ష్మణరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం రాజు, జనరల్ సెక్రటరీ జి రాజు,కోశాధికారి రాజారామ్, వేదవతి, జీవి శివకుమార్, గంగాధర కృష్ణ,ఎల్లిమెల్లి గణేష్,జేఆర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ శ్రీ త్రి లింగేశ్వర స్వామి దర్శనానికి విచ్చేసిన చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్ సర్పంచ్ బొమ్మారపు సురేష్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో జరిగే శ్రీ శ్రీ శ్రీ త్రీ లింగేశ్వర స్వామి దర్శనానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర షిప్స్ అండ్. గోట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్ ఆలయ సిబ్బంది గ్రామ సర్పంచ్ బొమ్మరపు సురేష్ ర్యాకల శ్రీనివాస్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్ ను ఘనంగా సన్మానించారు. తాజ్పూర్ గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు



# బీసీల ఆత్మీయ పురస్కారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కు ఆహ్వానం

## బిసి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు మురళీకృష్ణ

యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ బీసీల ఆత్మీయ పురస్కారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ని కలిసిన తెలంగాణ బిసి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు కె మురళీకృష్ణ రాష్ట్ర ఓబిసి సమన్వయ కమిటీ బిజెపి నాయకులు జి ఆనంద్ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి లింగం గౌడ్ ప్రధాన కార్యదర్శి కత్తుల సుదర్శన్ రావు ఉపాధ్యక్షులు అశ్విని రమేష్ యాదగిరి పాల్గొన్నారు



# కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన సింగిల్ విండో చైర్మన్ జక్కడి జంగారెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ : కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హాజరై పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణపూర్ సింగిల్ విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి నారాయణపూర్ ఎంపీపీ గుప్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు జల్లా మార్కండేయులు ఎండి రహీమ్ షరీఫ్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# ఘట్కేసర్ సిఐ అశోక్ రెడ్డిని శాలువాతో సత్కరించిన రాసమల్ల గణేష్



యాదాద్రి వార్త మిర్రర్ : ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ కు నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన అశోక్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువ తో సత్కరించిన టిఆర్ఎస్ నేత రాస మల్ల గణేష్



# కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి అసెంబ్లీ వద్ద పూల బొకేతో శుభాకాంక్షలు తెలిపిన టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్

మునుగోడు, వార్త మిర్రర్: మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులుగా ఎన్నికై ప్రమాణస్వీకారం చేసిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని అసెంబ్లీ ఆవరణలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన తెరాస పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ మునుగోడు మండల వైస్ ఎంపీపీ అనంత వీణ స్వామి గౌడ్ , టిఆర్ఎస్వి ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు శీర్గమళ్ళ కిషోర్ , మండల యువజన నాయకులు జంగిలి నాగరాజు , చోళ్ళేడు ఉప సర్పంచ్ గోదాల శంకర్ రెడ్డి , టిఆర్ఎస్వి నాయకులు వనం శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించిన ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్

ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 10 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ మున్సిపాలిటీ పరిధి అమనగల్ వ్యవసాయ మార్కెట్లో నూతనంగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను ఎలా జరుగుతుంది అని పరిశీలించి నిర్మాణ కార్మికులతో మాట్లాడి తెలుసుకున్న అమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్ ఈకార్యక్రమంలో చింతల్ పల్లి ఉప సర్పంచ్ అయిలా మహేష్ గౌడ్,నరేందర్ నాయక్, కృష్ణయ్య అలీ,శ్రవణ్ తదితరులు ఉన్నారు



## అనాధ పిల్లల ఆశ్రమానికి ఆర్థిక సహాయం అందించిన గ్రీన్ వుడ్ అప్సరప్రైమరీ పాఠశాల విద్యార్థులు

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 10 : తేది 09-11-2022, బుధ వారం రోజున కోరుట్ల పట్టణం లోని గ్రీన్ వుడ్ అప్సర ప్రైమరి పాఠశాల వారి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, మంథని డివిజన్ హ్యాండీ కప్ వెల్పర్ సొసైటీ, అనాధ పిల్లల ఆశ్రమం, జి. యం. ఆఫిస్ రోడ్ గాంధీనగర్ గోదావరిఖని అనాధ పిల్లల కొరకు 25,000/రూపాయలకు పైనగాను డబ్బులు జమ చేయడం జరిగింది. అనాధ పిల్లల ఆశ్రమం కొరకు డబ్బులు జమ చేసి సహాయం చేసినందుకు గాను ఏండిఏ చ్ డబ్ల్యూ ఎస్, సంస్థవాళ్ళు, మరియు అతిథులు విద్యార్థి ని, విద్యార్థులు ను ఎంత గానో అభినందించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులు గా విచ్చేసిన, సి. ఐ రాజశేఖర్ రాజు, మున్సిపల్ 2వార్డ్ కౌన్సిలర్ రఫీ,కేరళ హై స్కూల్ కర స్పండెంట్ అబ్దుల్ మోహీఎస్, ప్రిన్సిపాల్ ఉమేరియా సుల్తానా, అన్నం అనిల్, మరియు గ్రీన్ వుడ్ పాఠశాల ఉపాధ్యాయ క బృందం పాల్గొనడం జరిగింది.



## పరమేశ్వరుడు కోటి దీపారాధన కార్యక్రమంలో పాల్గొన్న బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 10 : కార్తీక మాసం సందర్భంగా హైదరాబాదులో ఎన్టీఆర్ గార్డెన్స్ లో భక్తి టీవీ ఎన్టీవీ ఛానల్ వాళ్ళు ఏర్పాటుచేసిన పరమేశ్వరుడి కోటి దీపారాధన ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి ఆమనగల్ మున్సిపాలిటీ టిఆర్ఎస్ ముఖ్య నాయకులు విట్టాయి పల్లి రమేష్. అమంగల్ మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్ పూసల భాస్కర్ పాల్గొనడం జరిగింది



## కాసాని ప్రమాణస్వీకారం కార్యక్రమానికి హాజరైన వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు పాత్తూరి వెంకట్రావు





వివేకానంద నగర్, వార్త మిర్రర్ నవంబర్ 10 : తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో కాసాని ప్రమాణస్వీకారం చేశాడు, ఈ కార్యక్రమంలో 122 డివిజన్ వివేకానంద నగర్ అధ్యక్షులు పాత్తూరి వెంకట్రావు ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలో అధిక సంఖ్యలో నాయకులు ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్నారు, అనంతరం వెంకట్రావు మాట్లాడుతూ తెలుగుదేశం జెండా తెలంగాణలో ఎదరడం ఖాయమని అన్నారు,ఈ కార్యక్రమంలో డివిజన్ టిటిడిపి సీనియర్ నాయకులు ఎన్ ఎస్ రాజు, ఆంజనేయులు, వెంకటయ్య, రాంబాబు,యాదగిరి,రాము,శ్రీనివాసరెడ్డి,హరిబాబు,ప్రసాదు, శ్రీ రామ్ మూర్తి,శ్రీనివాస్, మరియు తెలంగాణ తెలుగుదేశం నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తది తరులు పాల్గొన్నారు.

# శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి గోవిందా.. గోవింద

### జాతరకు తరలివచ్చిన వేలాది మంది భక్తులు







రేగొండ : వార్త మిర్రర్ : మండలంలోని తిరుమలగిరి చివారులో కొలువుదీరిన సుప్రసిద్ద దేవస్థానం తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నవి.చుట్టూ ఎత్తైన కొండలు ఎటు చూసినా పచ్చదనం, చల్లని ఆహ్లాదాన్ని కలిగించే వాతావరణం భక్తజన సంద్రంలో,గోవింద నామస్మరణ నడుమ రమణీయంగా కొనసాగుతున్న వెంకటేశ్వర స్వామి వారిని భక్తులు ఎంతో భక్తపారవశ్యంతో మొక్కులు చెల్లించుకున్నారు.జాతరకు వచ్చిన భక్తులకు సౌకర్యార్థం మునుపేఎన్నడూలేని విధంగా వన్వే ట్రాఫిక్ ఏర్పాటు చేయడంతో వాహనాల రద్దీ తక్కువయిందని భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.మొదట గుట్ట కింద ఉన్న పాలగుండంలో స్నానాలు ఆచరించి స్వామివారికి తలనీలాలు సమర్పిస్తున్నారు.అనంతరం రేగొండ పోలీస్ వారి సూచనలను అనుసరిస్తూ కొండపైకి గోవిందా నామ స్మరణ చేసుకుంటూ స్వామివారిని దర్శించుకుంటున్నారు. స్వామివారి దర్శనం అనంతరం గరుడ దీపం వద్ద తమ పాపాలను హరించాలని దీపంలో నూనె వేసి స్వామివారిని వేడుకోవడం ఆనవాయితీ.

### స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు

చిట్యాల సర్కిల్ సిఐ పులి వెంకట్ గౌడ్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు.భూపాలపల్లి జిల్లా మెజిస్ట్రేట్ రామచంద్రరావు ప్రిన్సిపల్ జెఎఫ్ సిఎం, సబ్ కోర్టు మెజిస్ట్రేట్ జయరాం రెడ్డి దర్శించుకున్నారు.వీరికి ఆలయ ఈఓ బిల్లా శ్రీనివాస్,ఆలయ చైర్మన్ కడారి జనార్ధన్, స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు అనంతరం గర్భగుడిలో ఆలయ ప్రధాన అర్చకులు కూర్మాచలం వెంకటేశ్వర్లు చే ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### శభాష్ పోలీస్

స్వామి వారు బ్రహ్మోషవాలకు వచ్చిన భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రేగొండ పోలీస్ వారి బందోబస్తుకు పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.గతంలో ఎన్నడు లేనివిధంగా వన్వే ఏర్పాటు చేయడం పట్ల మరింత హర్షం వ్యక్తం చేస్తున్నారు.దాదాపు 120 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై ననిగంటి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల భవనానికి శ్రీకారం చుట్టిన అతిరథులు

### ఎంపీ పోతుగంటి రాములు. ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి వార్త మిర్యాల న్యూస్ నవంబర్ 10 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం ఎంపి రాములు స్వగ్రామం గుండూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన బిల్డింగ్ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు హాజరై భూమి పూజ నిర్వహించారు అనంతరం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో మరియు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మరియు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి అదనపు కలెక్టర్ మను చౌదరి పాల్గొన్నారు ఎంపీ రాములు మాట్లాడుతూ: గ్రామంలో పాఠశాల బాగుంటేనే గ్రామం బాగుంటుంది. నా స్వగ్రామం లో నూతనంగా నిర్మిస్తున్న పాఠశాలకు సిఎస్ఆర్ నిధుల నుంచి 1 కోటి రూపాయలు జరిగిందన్నారు, ఎమ్మెల్యే నిధుల నుంచి 25 లక్షలు, ఎమ్మెల్సీ నిధుల నుంచి 20 లక్షలు, మన ఊరు మనబడి స్కీమ్ నుంచి 69 లక్షల ఇరవై మూడు వేలు, అన్ని నిధులతో జిల్లాలోనే ఆదర్శవంతంగా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అన్ని హంగులతో మన పాఠశాలను తీర్చిదిద్దుతామన్నారు గ్రామంలో పెద్దలు యువత అందరూ కలిసికట్టుగా ఉండి గ్రామ అభివృద్ధికి తోడ్పాటునందించాలన్నారు ఇంకా అవసరమైతే తన నిధులు వెచ్చిస్తామన్నారు అదేవిధంగా పాఠశాలలో మౌలిక వసతులు కూడా కల్పిస్తామన్నారు విద్యార్థులు బాగా చదువుకున్నప్పుడే గ్రామాల అభివృద్ధి చెందుతాయి అన్నారు పాఠశాల భవనాన్ని నాణ్యతగా నిర్మించాలన్నారు పార్లమెంటు పరిధిలోని కల్వకుర్తి కొల్లాపూర్ నంద్యాల జాతీయ రహదారి గురించి పలుమార్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ని కలిసి ఇచ్చి అనుమతులు పొందడం జరిగింది కృష్ణా నదిపై నిర్మించే తీగల వంతెన



ప్రపంచంలోనే రెండవది, భారతదేశంలో మొట్టమొదటి మొదటిది బ్రిడ్జ్ పైన వాహనాలు వెళ్లే విధంగా కింద పర్యాటకులు నడిచే విధంగా ఉంటుంది కొల్లాపూర్ పర్యాటక ప్రాంతంగా బాగా అభివృద్ధి చెందుతుందన్నారు నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు అదేవిధంగా పాఠశాలలో 9 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి, మంచిగా చదివి మార్కులు తెచ్చుకుని గ్రామాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలన్నారు అనంతరం గ్రామంలో పర్యటించి, నూతనంగా నిర్మిస్తున్న ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, నాణ్యత ప్రమాణాలతో త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని అన్నారు

# బ్యాంకు ఉద్యోగుల సమ్మె.. 19న ఆర్థిక కార్యకలాపాలపై ప్రతికూల ప్రభావం

ఈ నెల 19న బ్యాంకింగ్ ఉద్యోగులు దేశవ్యాప్తంగా సమ్మె చేయనున్నారు. దీంతో ఏటీఎంలతోపాటు బ్యాంకింగ్ సేవలపై ప్రతికూల ప్రభావం పడనుంది. తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం (ఏఐబీఈఏ) దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది. నవంబర్ 19 మూడో శనివారం. సాధారణంగా ప్రతి నెలా తొలి, మూడో శనివారం బ్యాంకులు తెరిచే ఉంటాయి. రెండో, నాలుగో శనివారం బ్యాంకులకు సెలవు.ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబీఏ)కు అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి సీహెచ్ వెంకటాచలం నోటీసు ఇచ్చారు. తమ సభ్యులు ఈ నెల 19న సమ్మెలోకి వెళ్లాలని ప్రతిపాదించారని ఆ నోటీసు సారాంశం. రెగ్యులేటరీ ఫైలింగ్‌లో బ్యాంక్ ఆఫ్ బరోడా ఈ సంగతి బయట పెట్టింది. సమ్మె జరిగిన రోజుల్లో బ్యాంకు శాఖలు, ఆఫీసుల్లో కార్యకలాపాలు సజావుగా సాగడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు బ్యాంక్ ఆఫ్ బరోడా వెల్లడించింది.యూనియన్ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటున్న బ్యాంకు ఉద్యోగులను యాజమాన్యాలు లక్ష్యంగా చేసుకుని వేధిస్తున్నాయిన ఏఐబీఈఏ ప్రధాన కార్యదర్శి సీహెచ్ వెంకటాచలం గత నెలలో ప్రకటించారు. ఇటీవలి కాలంలో యూనియన్‌లో చురుగ్గా పాల్గొంటున్న వారిపై వేధింపులు, దాడులు ఎక్కువ అయ్యాయన్నారు. ఉద్దేశపూర్వకంగానే వేధింపులు జరుగుతున్నాయన్నారు. ఇది కొంత పిచ్చితనంగా మారుతున్నదని, దీన్ని తాము వ్యతిరేకిస్తామని, ప్రతిఘటిస్తామని తెలిపారు.సొనాలీ బ్యాంక్, ఎంయూఎఫ్‌జీ బ్యాంక్, ఫెడరల్




బ్యాంక్, స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్ వంటి పలు బ్యాంకులు యూనియన్ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటున్న తమ సిబ్బందిని తొలగించాయని వెంకటాచలం ఆరోపించారు. 3,300 మందికి పైగా క్లరికల్ సిబ్బందిని ఒక శాఖ నుంచి మరోశాఖకు బదిలీ చేశారని, ఇది బ్యాంకు లెవల్ స్టేట్‌మెంట్, ద్వైపాక్షిక ఒప్పందాలను ఉల్లంఘించడమేనన్నారు.

# మార్కెట్లోకి మరో బుల్లికారు.. ఇవే దీని ప్రత్యేకతలు

ఇప్పుడంతా ఎలక్ట్రిక్ వెహికల్స్ (ఈవీ) ట్రెండ్ సాగుతున్నది. వివిధ కార్ల కంపెనీలు, టూ వీలర్స్ తయారీ సంస్థలు అధునాతన ఫీచర్లతో సరికొత్త ఎలక్ట్రిక్ వెహికల్స్‌ను తేవడంలో పోటీ పడుతున్నాయి. ఈ జాబితాలోకి ఫాక్స్‌కాన్ కూడా వచ్చి చేరింది. ఫాక్స్‌కాన్ సారథ్యంలోని ఎలక్ట్రిక్ వెహికల్ కన్సార్టియం ఎంఐహెచ్ (MIH) మంగళవారం కీలక ప్రకటన చేసింది. మార్కెట్‌లోకి మూడు సీట్లతో కూడిన సింగిల్ రో కారు తేనున్నట్లు వెల్లడించింది. ఆసియా దేశాల్లోని సింగిల్ చైల్డ్ ఫ్యామిలీస్‌కు ఈ బుల్లి కారు పాపులర్ కానున్నది. జపాన్‌తోపాటు భారత్, థాయిలాండ్, తైవాన్, ఇండోనేషియా వంటి మార్కెట్లలోకి ఈ త్రీ సీటర్ కారును తీసుకెళ్లాలని తలపోస్తున్నది. ఆసియా దేశాల్లో స్మాల్ ఎలక్ట్రిక్ కార్లకు మంచి గిరాకీ ఉంది. ఈ నేపథ్యంలో ఫాక్స్‌కాన్ – ఎంఐహెచ్ –కన్సార్టియం – ప్రాజెక్ట్ ఎక్స్– పేరుతో తొలి ఎలక్ట్రిక్ కారు తయారు చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసింది. వచ్చే ఏడాది భారీ స్థాయిలో ఉత్పత్తి ప్రారంభించాలని కూడా యోచిస్తున్నది. దీని ధర 20 వేల డాలర్ల లోపే ఉంటుందని అంచనా.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038